సంపుటం 18 సంచిక 108 రిజిస్టరు నెం. A 45 స్థాపితము 1926

గోలకొండపత్రిక

28-4-1960 హైదరాబాదు శనివారం

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం. ఎ.

4 పేజీలు 7 నయాపైసలు

101255

కర్నూలు తదితర జిల్లాల్లో సహాయతా పనులు

హైదరాబాద్, ఏప్రిల్ 22: కడప చిత్తూరు అనంతపురం కర్నూలు జిల్లాల్లోని కాటక ప్రాంతాలలో వెంటనే సహాయతా చర్యల ప్రారంభించవలసినదిగా ప్రభుత్వం కలక్టర్ల ఆదేశించినదని ముఖ్యమంత్రి నేడు పత్రికా ప్రతినిధులకు తెలిపారు. సహాయతా పనులకై కర్నూలు కలక్టర్ ఆధీనంలో లక్షరూపాయలు కడప అనంతపురం చిత్తూరు కలక్టర్ల ఆధీనంలో రు. 2 లక్షల చొప్పున ఉంచబడినవి. కర్నూలు కలక్టర్‌కు మరో లక్ష ఈ నిమిత్తమై ఇవ్వబడగలవు.

సంస్కృత వాచకాలకు బహుమతులు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22: సంస్కృత భాషలో వెలువరించే మూడు ప్రమాణ ఆధునిక వాచకాలకు బహుమతులిచ్చే పథకాన్ని భారత ప్రభుత్వం ప్రవేశ పెట్టిందని కేంద్ర విద్యామంత్రిత్వశాఖ తెలియజేసింది. మిడిల్ స్కూళ్ళు లేదా లోవర్ సెకండరీ స్కూళ్ళలో చదువుకునే 10-18 ఏళ్ళ మధ్యవయస్కులైన బాలల కోసం యీ వాచకాలు రచింపబడి వుండాలి. వాటి గ్రంథకర్తలకు రు. 2400 లూ. రు. 2100లూ, రు.1800 లూ:విలువైన మూడు బహుమతు లిస్తారు. ఈవాచకాల ప్రతులనుపంపేందుకు గడువు 1960 జూలై 31. ఇందుకు సంబంధించినయితర వివరాలను స్పెషల్ ఆఫీసరు (సంస్కృతం), కేంద్ర విద్యామంత్రిత్వశాఖ,న్యూఢిల్లీ-2 అనే చిరునామాకు వ్రాసి పొందవచ్చును.

అసెంబ్లీలో పంజాబ్ ప్రభుత్వ ఓటమి

ప్రభుత్వం వ్యతిరేకించిన అనధికార తీర్మానానికి శాసనసభ ఆమోదం

చండీఘర్, ఏప్రిల్ 22

పంజాబ్ శాసనసభ నోటి మాట ఓటుతో అనధికారతీర్మానాన్ని ఆమోదించడంతో పంజాబు ప్రభుత్వానికి ఓటమి సంభవించినది. సభకు అధ్యక్షత వహించిన డిప్యూటీ స్పీకర్ శ్రీ సరూప్‌సింగ్ తీర్మానం ఆమోదించబడినట్లు ప్రకటించగానే ప్రతిపక్షసభ్యులు హర్షధ్వానాలు చేశారు. ఆ తీర్మానాన్ని ప్రభుత్వం వ్యతిరేకించి ఉంది.

సర్దార్ భూపేందర్ సింగ్ మాన్ చే (కాం) ప్రతిపాదించబడిన ఈ అనధికార తీర్మానం గత మార్చి 17 నుండి వాలుగు అనధికార తీర్మానాల రోజులలో చర్చించబడింది. బాలిక వివాహమయిన తరువాత ఆమె తండ్రివాటాలో గాక మామగారి వాటాలో భాగస్వామి అయ్యేటట్లు హిందూ వారసత్వ చట్టాన్ని సవరించాలని రాష్ట్రప్రభుత్వం కేంద్రాన్ని కోరాలని ఈ తీర్మానము కోరుతున్నది.

రెవిన్యూమంత్రి జ్ఞానిక్తార్ సింగ్ విజ్ఞప్తిపై ఈతీర్మానాన్ని ఉపసంహరించుకోడానికిఅంతకుముందు సర్దార్ భూపేందర్ సింగ్ మాన్ అంగీకరించారు. కాని ఉపసంహరణ ప్రతిపాదన తోసివేయబడింది.

పిఠాపురం ఉపఎన్నిక ఫలితం ప్రజాపార్టీ బలానికి నిదర్శనం

శ్రీ తెన్నేటి విశ్వనాథం ప్రకటన

విశాఖపట్నం, ఏప్రిల్ 22

ప్రజాపార్టీనాయకుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం ఒక ప్రకటనలో ప్రజాపార్టీ బలాన్ని శంకించినవారు పిఠాపురం ఉపఎన్నిక ఫలితాన్ని చూసి తమ అభిప్రాయం మార్చుకొంటారని అన్నారు.

ఆయన ఆ ప్రకటనలో ఇంకా యిలా పేర్కొన్నారు:

"ప్రజాపార్టీ అభ్యర్థికి పోటీగా ఒక మంచివ్యక్తి నే [డా॥ తణికెల్ల సత్యనారాయణమూర్తి] నిలబెట్టారు. పూర్వంనుండే ఆయన కాంగ్రెసు సంస్థలో చాల కృషి చేశారు, కాని యిప్పటివరకూ వారిని విస్మరించారు. ఈ ఉపఎన్నిక సందర్భంగా ఏడుగురు మంత్రులు వచ్చి ప్రచారం చేశారు. ముఖ్యమంత్రి యీప్రాంతంలో పర్యటిస్తూ యీ ఎన్నికలో కాంగ్రెసు అభ్యర్థి గెలుపొందనిచో తన మంత్రివర్గంపట్ల అవిశ్వాసాన్ని ప్రకటించినట్లుఎంచుకొంటానని ఉపన్యసించారు. ఏదిఎట్లాఉన్నా ప్రజాపార్టీఅభ్యర్థి శ్రీ వేకేటి తమ్మిరాజు [మంగితుర్తి] పెద్దమెజార్టీతో గెలుపొందారు. ముఖ్యమంత్రి చెప్పిన యీ మాటను ముఖ్యమంత్రి, వారిస్నేహితులుప్రచార అంశంగా తీసుకొంటారేగాని తీవ్రముగా తీసుకోరనుకొంటాను. లేక ముఖ్యమంత్రి తనమాటకు అనుగుణముగా నడుచుకుంటారా? ఏది ఎట్లా ఉన్నా అసలువిషయం అదిప్రతిపక్షాలకాంగ్రెసుబలం పెరుగుతుందని చెప్పుకుంటున్నారు. యథార్థ విషయాన్ని తెలుసుకొనేందుకు స్థూలరూపంఅధారపడదని వ్యక్తులకు తెలుస్తుంది ఆహార సమస్యను పరిష్కరించలేక పోయినందున కంట్రోళ్లతో వూపిరిఆడక పోతున్నందున కార్యనిర్వహణ శాఖను అధికారాలను దత్తత చేసినందున, వర్గపరిపాలనా విధానాన్ని అవలంబిస్తున్నందున ప్రాథమిక హక్కులపైనా న్యాయశాస్త్రంపైనా దాడులుజరుపుతున్నందున ప్రజలు విసిగి కాంగ్రెసు నాయకత్వానికి సుదూరంగా పోతున్నారు".

WE UNDERTAKE INVISIBLE DARNING AT VERY REASONABLE CHARGES
Fashions ELECTRIC DRY-CLEANERS
KINGSWAY PARKLANE RESIDENCY NAMPALLY NAYAPUL NATHKUDA

నగరఎన్నికల సంఘంచే ఉపసంఘాల నియామకం

మే 1 నుండి మునిసిపల్ ఎన్నికల ప్రచారం ప్రారంభం

హైదరాబాద్, ఏప్రిల్ 22

జరుగనున్న మునిసిపల్ ఎన్నికల దృష్ట్యా, ఈమధ్య హైదరాబాద్ పట్టణ కాంగ్రెస్‌చే ఏర్పరచబడ్డ పట్టణ ఎన్నికల సంఘం నిన్న సాయంత్రం శ్రీ నర్సింగ్ ప్రసాద్ జైస్వాల్ అధ్యక్షతన పట్టణ కాంగ్రెస్ కార్యాలయములో సమావేశమైనది.

మే 1 వ తేదీ నుండి మండల కాంగ్రెస్ స్థాయిలో గ్రూప్ మీటింగులు తీసుకొనుటకు నిశ్చయింపబడినది. 400 పోలింగ్ బూతులవద్ద, బహిరంగ సమావేశాలవద్దక్రమశిక్షణనుకాపాడుటకు గాను 12 వందల మంది వాలంటీర్లను చేర్పించుటకు గాను 8 ఉపసంఘాలను ఏర్పరచారు.

వాలంటీర్ల పట్టికను పరిశీలించుటకు గాను శాసన సభ్యులు శ్రీయుతులు వాసుదేవనాయక్, కొత్తూరు సీతయ్యగుప్త, మీర్ అహమదలీఖాన్, గోపాలరావు ఎక్బోటేలతో ఒకఉపసంఘాన్ని ఏర్పరచారు. వీరు వరుసగాసుల్తాన్ బజార్, బేగంబజార్, ముషీరాబాద్, జూబ్లీహిల్సు,ఆసిఫ్‌నగర్,మలక్‌పేట్, యాకూత్‌పురా, హైకోర్టు, పద్మగట్టీ అసెంబ్లీనియోజకవర్గాలలో జరుగు "పరిశీలక చర్యల"ను ఆజమాయిషీ చేస్తారు.

ఎన్నికల ప్రణాళికను సిద్ధం చేయుటకు శ్రీయుతులు గోపాలరావు ఎక్బోటే, కేశవప్రసాద్ మిశ్రా, బి. రాందేవ్‌లు సమావేశకులుగా ఒకఉపసంఘాన్ని వేశారు. శ్రీయుతులు వాసుదేవ నాయక్, సీతయ్య గుప్త, ఎర్రం సత్యనారాయణలు సమావేశకులుగా ఒక ఆర్థిక సంఘాన్ని కూడ ఏర్పరచారు.

చైనాప్రధాని చౌఎన్‌లై ఈనెల 20 వ తేదీన రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్‌ను కలుసుకొని మాట్లాడారు. ఈచిత్రంలో రాష్ట్రపతికి ఎడమవైపున ఉన్నవారు చైనా విదేశాంగమంత్రి మార్షల్ చెన్‌యి.

సిలోన్‌లో శ్రీ సేనానాయకే ప్రభుత్వం ఓటమి

ఎన్నికలు జరిగిన నెల లోగానే అస్థిమితస్థితి

కొలంబో, ఏప్రిల్ 22

నెల రోజులక్రితం సిలోన్‌లో ఏర్పడిన డడ్లే సేనానాయకే యునైటెడ్ నేషనల్ పార్టీ ప్రభుత్వం నేడు పార్లమెంటులో ఓటమిని పొందినది.

గవర్నర్ జనరల్ ప్రసంగంపై జరిగిన చర్చపై ఓటింగ్ తీసుకోగా ప్రభుత్వానికి అనుకూలముగా 61 ఓట్లు, ప్రతికూలముగా 86 ఓట్లు వచ్చాయి. 8 మంది ఓటింగ్‌లో పాల్గొనలేదు.

రేపు గవర్నర్ జనరల్ ఆలివర్ గుణతిలకే సేనానాయకేను పిలువగలరు. అప్పుడు ఈతను తన రాజీనామాను అందజేయ గలడని భావించబడుతున్నది. సేనానాయకే గవర్నర్ జనరల్‌కు పార్లమెంటును రద్దుచేసి తిరిగి ఎన్నికలు జరిపించవలసినదిగా సిఫారసు చేయగలనని ఈ వరకే ప్రకటించాడు.

1960 మార్చి 19వ తేదీన జరిగిన ఎన్నికల తర్వాత సేనానాయకే అధికారంలోనికి వచ్చాడు. ఈ ఎన్నికలలో ఏపార్టీకి ప్రభుత్వాన్ని ఏర్పరచేందుకు అవసరమగు ఖచ్చితమైన మెజారిటీ రాలేదు. సేనానాయకే పార్టీ 151 ఎన్నికస్థానాలుగల సిలోను ప్రజాప్రతినిధుల సభలో 50 స్థానాలమసంపాదించుకొన్నప్రధానపక్షంగా వచ్చినది. ఈ పార్లమెంటు మిగతా ఆరు స్థానాలు గవర్నర్ జనరల్ నామినేట్ చేసేవి. శ్రీలంక ఫ్రీడం పార్టీకి పార్లమెంటులో గల సంఖ్యబలం 46స్థానాలు. శ్రీ సేనానాయకే సి.పి.డి నిల్వాను ప్రభుత్వం ఏర్పాటు చేయుటకు ఆహ్వానించ వలసినదిగా గవర్నర్ జనరల్‌కు సలహా ఇవ్వగలడని మరోవార్త. ఐతే ఈ సలహానుగవర్నర్ ఎంతవరకుపాటిస్తాడో చూడాలి. ఈతను నాయకత్వం వహించే ఎస్. ఎల్. ఎఫ్. పి. పార్టీకి తగినంత పార్లమెంటరీ బ్యాంకింగ్ ఉండగలదని తలచబడుతున్నది. ఈ పార్లమెంటుకు ఎన్నికలు జరిగి పట్టుమని ఒక మాసమే గడచినందున ఇంత త్వరగా తిరిగి ఎన్నికల జరిపించడం బాగుండదని దాదాపు అన్ని ప్రతిపక్షాలు అభిప్రాయ పడుతున్నాయి. ప్రతిపక్షాలలో ఒకటి తిరిగి ఎన్నికలు జరిగేవరకు జాతీయ సంరక్షక ప్రభుత్వం ఏర్పడిన తగునని సూచన చేసినది, కాని దీనిని ప్రస్తుత ప్రధాని ఆచరణ సాధ్యం కాదని తోసివేశాడు.

కాశ్మీర్ విభజనకు అంగీకరించరాదు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22

ఎట్టి పరిస్థితుల్లోను కాశ్మీర్ విభజనకు భారత ప్రభుత్వం అంగీకరించరాదని కాశ్మీర్ భూభాగంనుండి సంయుక్త రాజ్యసమితి దురాక్రమణదారును తొలగింప లేకపోయినందుకు ఆక్షేపణగా భారత ప్రభుత్వం సమితికి చేసిన తన ఫిర్యాదును ఉపసంహరించుకోవాలని ఎమ్. ఎ. తారిఖ్ (జమ్ము-కాశ్మీర్) భారత ప్రభుత్వాన్ని కోరుతూ లోకసభలో ఒక తీర్మానాన్ని ప్రతిపాదించారు.

పాకిస్తాన్ మంగ్లాడామ్‌ను నిర్మించకుండా ఉండటానికి పాకిస్తానీయులు యుద్ధ విరమణ రేఖను ఉల్లంఘించకుండా ఉండటానికి భారత ప్రభుత్వం గట్టి చర్యలు ఏమైనా తీసుకొన్నదీ లేనిది ఈతను తెలుసుకొన గోరాడు. ఈ తీర్మానంపై చర్చలో జోక్యం కలిగించుకొంటూ దేశ రక్షణమంత్రి కృష్ణమీనన్ సమితిలో ఈ వివాదం ఉన్నంత మాత్రాన నష్టమేమీ లేదని ఇందువల్ల కలిగే ప్రయోజనాలు అధికమని అన్నారు.

హైదరాబాదు, ఏప్రిల్ 22

విశాఖపట్నంలోని ఆంధ్రవైద్య కళాశాలలోనూ, హైదరాబాదులోని ఉస్మానియా వైద్య కళాశాలలోనూ, గుంటూరు వైద్యకళాశాలలోను శానిటరీ ఇనస్పెక్టర్ల కోర్సులో శిక్షణ పొందినవారు 1960 జూన్ 27వ తేదీనుంచి జరిగే శానిటరీ ఇనస్పెక్టర్ల సర్టిఫికెటు పార్టు 2 పరీక్షకు దరఖాస్తులు పెట్టుకోవచ్చును. ఈ పరీక్షకు కూర్చొనదలచిన ఆంధ్రప్రాంతపు అభ్యర్థులు మొత్తం పరీక్షకైతే రూ. 30 లనూ, ఒక సబ్జెక్టుకైతే రు. 10 లనూ, తెలంగాణా ప్రాంతపు అభ్యర్థులు మొత్తం పరీక్షకు గానీ లేదా ఏదైనా పార్టుకు గాని రు. 8.58 ల ఫీజును చెల్లించవలసి వుంటుంది. ఫీజు మొత్తాన్ని ఆంధ్రప్రదేశ్‌లోని ఏదైనా ప్రభుత్వశెలెరీలో "మెడికల్-జె. మినిలేనియస్" అనేపద్దుకు జమకట్టి రశీదును దరఖాస్తుతో జోడించి అభ్యర్థులు ఎనుకున్న కేంద్రాన్నిబట్టి పైన పేర్కొన్నవాటిలోఏదైనాఒక వైద్య కళాశాల ప్రిన్సిపాలుకు 1960 మే 31వ తేదీనాటికి పంపించవలెను. ఆ తరువాత చేరే దరఖాస్తులు పరిశీలింపబడవు.

30వ తేదీరాత్రి మహారాష్ట్ర ప్రారంభోత్సవం

బొంబాయి, ఏప్రిల్ 22

ఏప్రిల్ 30వ తేదీ మధ్యరాత్రి ప్రధానినెహ్రూ నూతన మహారాష్ట్ర రాష్ట్రానికి ప్రారంభోత్సవం చేస్తారు.

ఉత్తర బొంబాయిలోని శివాజీ పార్కు, దక్షిణ బొంబాయిలోని చౌపాతి మైదానంలో జరిగే మాస్ ర్యాలీలందు ప్రసంగిస్తారు.

మోసపు సాధువులలో చిక్కిన మాజీహోటల్ యజమాని

హైదరాబాద్, ఏప్రిల్ 22

బంగారాన్ని తయారుచేసే మూలికను ఇస్తానన్న మోసపుసాధువలలో చిక్కుకొని హిమాయత్‌నగర్‌లోని మాజీహోటల్ యజమాని ప్రాణాపాయాన్ని తెచ్చుకొన్నాడు. ఈతనిని సాధువు మధ్యప్రదేశ్‌కు తీసుకొనివెళ్ళి నరబలి ఇవ్వదలుస్తున్నాడని తెలుస్తున్నది. వీరిజాడ తెలియరావడంలేదు.

సాధువు మోసంలో పడ్డవ్యక్తి పేరు నరసరాజు వయస్సు 35సంవత్సరాలు. కడపజిల్లాలోని రాయచోటితాలూకా ఈతని అసలుస్థానం.

గవర్నర్ వేసవి మకాం

హైదరాబాద్, ఏప్రిల్ 22

ఈనెల 23 వ తేదీన వేసవి మకాముకై రాష్ట్ర గవర్నర్ సతీసమేతంగా హార్ స్లేకొండలకు వెళ్ళుతారు.

అధికోత్పత్తికి వ్యవసాయ క్రెడిట్ పైలట్ పథకం

అమలు జరపాలని రాష్ట్రప్రభుత్వ నిర్ణయం

హైదరాబాద్, ఏప్రిల్ 22

రాష్ట్రంలోని 20 జిల్లాలలోనూ జిల్లాకొక పంచాయతీ సమితి బ్లాకులో 10 గ్రామాలను ఎన్నుకొని అక్కడ అధికోత్పత్తి నిమిత్తంవ్యవసాయ క్రెడిట్ పైలట్ పథకాన్ని అమలు జరపాలనే కేంద్ర ప్రభుత్వ సూచనను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆమోదించినది.

భూస్వాముల నుండి కౌలుకు భూమిని తీసుకొన్న కౌలుదార్లు లేక, చిన్న రైతులకు తగినంత ఆర్థిక సహాయం చేసుడానికి యీ పథకం ఉద్దేశించినది. గ్రామస్థాయిలో ప్రతి కుటుంబం అధికోత్పత్తిని సాధించడానికి వినియోగపడుతుంది. గ్రామసేవకులు, తదితర సమాజాభివృద్ధి బృందముల వారి సహాయంతో గ్రామ సంఘాలు పథకాన్ని రూపొందించి అనధికార సంస్థలు, నాయకుల సహకారంతో అమలు జరపడం జరుగుతుంది.

సహకార మార్కెటింగ్‌తో కలపబడిన గ్రామ వ్యవసాయోత్పత్తి కార్యక్రమ ఆశయాలు: (1) పుంత కాల్వల నిర్వహణతోసహా నీటిపారుదల సౌకర్యాల్ని సంపూర్ణంగా వినియోగించుకోవడం, (2) మంచి విత్తనాలు ఋణరూపములో ఇవ్వడం, (3) తగినన్ని ఎరువుల సరఫరా, (4) గ్రామంలో తగినన్ని పచ్చి ఎరువులు, కంపోస్టు ఏర్పాటు.

ఉత్పత్తి కార్యక్రమం తదితర అంశాల ఆధారంగా సెంట్రల్ బ్యాంకులు గ్రామ సహకార సంఘాలకు ఋణాలిస్తాయి.

ఈ ప్రణాళికల అమలుకు బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ ద్వారా పంచాయతీ సమితి బాధ్యత వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినది.

గుంతకల్లు సహకార నూలుమిల్లు విస్తరణ

హైదరాబాద్, ఏప్రిల్ 22

గుంతకల్లు సహకార నూలు మిల్లు విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించినది. ఈ మిల్లులో ప్రస్తుతం 16 వేల కదుళ్ళున్నాయి. వీని సంఖ్య మరో 3500 కు పెంచబడుతుంది. అప్పుడు ఈ మిల్లులో 20 నెంబరు నూలు నెలసరి 900 బేళ్ళు ఉత్పత్తి కాగలదు.

నెహ్రూతో చౌఎన్‌లై 3వరోజుసంప్రదింపులు

మధ్యాహ్నం ఆర్థికమంత్రితో సమావేశంగూడా

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22

ఇండియా-చైనా సరిహద్దు వివాదానికి సంబంధించిన వివిధాంశాలపై ఉభయదేశాల ప్రధానులు నేడు రెండుగంటల సుదీర్ఘ నిముషాలసేపు సంప్రదించారు.

చౌఎన్‌లై ఢిల్లీకి వచ్చినప్పటినుండి ఇప్పటివరకు నెహ్రూతో మొత్తము 9 గంటల 10 నిముషాలు సరిహద్దు సమస్యపై సంప్రదించారు. ఈ నెల 25 తో వీరిసంప్రదింపులుముగుస్తాయి.

చైనా విదేశాంగమంత్రి చెన్‌యి సర్దార్ స్వర్ణసింగ్‌తో దాదాపు రెండు గంటలు మాట్లాడాడు. ఈతను నేడు ఢిల్లీ నగరాన్ని తిరిగి చూచాడు.

చైనీస్ ప్రధాని చౌఎన్‌లై నేటి మధ్యాహ్నం భారత ఆర్థికమంత్రి మొరార్జీదేశాయితో రెండుగంటల సేపు సంప్రదించారు శ్రీ దేశాయి కేంద్ర మంత్రిమండలి దేశాంగ వ్యవహారాల సబ్‌కమిటీ సభ్యుడు. ఈసమావేశంతర్వాత దేశాయిని పత్రికల వారు కలుసుకోగా చౌతనతో గడిపిన రెండుగంటల సమయం చాలా ఆసక్తిదాయకంగా గడచినదన్నారు. మీసమావేశంఫలప్రదమైనా ఆశయాలు కాన్పించాయా అని అడుగగా ఇది ప్రధానంగా ఇరు ప్రధానులకు సంబంధించిన అంశమని అన్నారు.

ఉపరాష్ట్రపతితో మధ్యాహ్నభోజనము చేసినతర్వాత నేరుగా ఆర్థిక మంత్రిఇంటికి వచ్చారు: ఈతనివెంట చైనా విదేశాంగమంత్రి, ఉపమంత్రి గూడా ఉన్నారు.

దక్షిణ కొరియాలో విద్యార్థుల ప్రదర్శనలు

సియోల్, ఏప్రిల్ 22

ఇక్కడికి 20 మైళ్ళ దూరంలోగల ఇన్‌చోన్‌లో హైస్కూలు విద్యార్థులు వేయిమంది ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రదర్శనల జరిపారు ఐదేట్టి దౌర్జన్య చర్యలు జరుగలేదని. ప్రదర్శనలు ప్రశాంతంగానే ముగిశాయని తెలుస్తున్నది.

విదేశీపతాకం అనుకరణ

మనదేశంలో కొన్నిపార్టీలు చేసినవిషయమై లోకసభలో ప్రశ్నలు: కేంద్రమంత్రిశ్రీపంత్ వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22

భారతదేశంలో ఏ రాజకీయ పార్టీ అయినా విదేశీపతాకాన్ని తమపార్టీపతాకంగా చేసుకొన్న విషయం భారత ప్రభుత్వానికి తెలియదని లోక సభలో ఒకప్రశ్నకు జవాబిస్తూ హోంమంత్రి శ్రీ పంత్ అన్నారు.

దేశంలోని ఏపార్టీ పతాకమైనా ఏ విదేశీపతాకంతో పోలిక కలిగిఉన్నదా అని అరబిందుఘోషల్ ప్రశ్నించారు.

విదేశీ పతాకాన్ని ఉపయోగించరాదనే నిషేధంలేదనీ, అయితే అది దేశభక్తిలేని చర్యగా భావించబడితే ఆ ప్రశ్న పరిశీలించబడుతుందనీ పంత్ అన్నారు. రష్యా పతాకం, కమ్యూనిస్టుపార్టీ పతాకాలమధ్య వ్యత్యాసమున్నదన్నారు.

స్వతంత్రపార్టీ పతాకానికీ, అమెరికా పతాకానికీ పోలిక ఉందా అని హరిశ్చంద్ర హెడా ప్రశ్నించగా అది డిజైన్ అయినదీ లేనిదీ తనకుతెలియదని పంత్ అన్నారు.

రోడ్ల అభివృద్ధికి జిల్లాకు రు. 10 లక్షల కేటాయింపు

హైదరాబాద్, 22

1960-61 సంవత్సరానికి జిల్లాలో రోడ్ల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వానికి రు. 10 లక్షలు కేటాయించబడినవి.

కుటుంబ నియంత్రణకు మత వ్యతిరేకతలేదు

ఇది భారతదేశంలో చాల ఉపయోగకరమని బి.కె.నెహ్రూ

వాషింగ్‌టన్, ఏప్రిల్ 22

భారత ఆర్థిక వ్యవహారాల కమీషనర్ జనరల్ శ్రీ బి.కె. నెహ్రూ కొలంబియా జిల్లా కుటుంబ నియంత్రణ సమితి వార్షిక సమావేశంలో ప్రసంగిస్తూ తన దేశంలో కుటుంబ నియంత్రణకువ్యతిరేకంగా మతసంబంధమయిన అభ్యంతరమేమీ రాకపోవడము అక్కడ జనాభాను అరికట్టడానికి చాల ఉపయోగకరంగా ఉందని అన్నారు.

గతంలో ఇతర దేశాలలో కంటె యిప్పుడు భారత దేశంలో కుటుంబ నియంత్రణ ప్రచారం త్వరితగతిని జరగడానికి అనుకూలమయిన వాతావరణం ఉందన్నారు.

ఈ ప్రచారం వలన ఫలితం ఎలా ఉంటుందో ఇంకా చూడవలసిఉందని శ్రీ నెహ్రూ అన్నారు.

పోచంపల్లిలో సహకారోద్యమం అభివృద్ధి

హైదరాబాద్, 22

భూదాన యజ్ఞ జన్మస్థలమైన పోచంపల్లిలో సహకారోద్యమం బాగా విస్తృతపరచబడింది.

ఇండియా మీదుగా ఉభయ పాకిస్తానులకు రైలుమార్గం

ఇవ్వకూడదని లోకసభలో కాంగ్రెస్ సభ్యుల వాదన

కొత్తఢిల్లీ, ఏప్రిల్ 22

తూర్పుపశ్చిమపాకిస్తాన్‌లనురైల్వే మార్గంగా ఇండియామీదుగా కలుపడానికి అంగీకరించరాదని, ఇది పరోక్షంగా ఇండియామీదుగా తోవ ఇవ్వాలన్న దేశ విభజనకాలంనాటి కోర్కెలను తీర్చినట్టే కాగలదని ఒక సభ్యుడు నేడు లోకసభలో వాదించాడు.

1957-58 సంవత్సరానికి రైల్వే మంత్రాంగం ప్రతిపాదించిన అదనపు గ్రాంట్లపై జరిగిన అసంపూర్తి చర్చ సందర్భంగా మహావీర్ త్యాగి (కాంగ్రెస్) పైవిధంగా వాదించారు. ఉభయదేశాల అభివృద్ధికి పరస్పరం దోహదం చేసుకొనవలసినదేనని ఐతే ఇండియా-పాకిస్తాన్‌లమధ్య అపరిష్కృతంగా పెక్కు సమస్యలు ఉండగాదీనిని విడిగా తీసుకొని చర్చించడం బాగాలేదని ఇందువల్ల ప్రమాదం కలదని అన్నాడు. ఈతని వాదనను శ్రీరఘునాథసింగ్ డాక్టర్ ఎమ్ ఎస్.ఆనే బల పరచారు.

నాగార్జున సాగర్‌వద్ద చౌక ఆహార ధాన్య దుకాణాలు

హైదరాబాదు, ఏప్రిల్ 22

నాగార్జున సాగర్ ప్రాంతంలో ఆహార ధాన్యాల చౌక దుకాణాలు తెరవడానికి రాష్ట్రప్రభుత్వంనిర్ణయించినదని వ్యవసాయమంత్రి శ్రీ రామచంద్రారెడ్డి నేడు తెలిపారు. ఎన్నిపాపులుతెరవాలో ఇంకా నిర్ణయం తీసుకొనబడలేదు.

బెల్జియన్ విమాన ప్రమాదం

బ్రస్సెల్స్, ఏప్రిల్ 22

బెల్జియన్ ఎయిర్ లైనర్ ఒకటి బెల్జియన్ కాంగోలోకూలిపడటంవల్ల 33 మందిమరణించారు. ఈ ప్రమాదం నుండి విమానంలోని ఏఒక్కరూ బ్రతికి బయటపడలేదని తెలుస్తున్నది.

ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణం: పనులు

త్వరితగతిన పూర్తి చేసేందుకు ఉన్నతస్థాయి సమాలోచన

హైదరాబాద్, ఏప్రిల్ 22

రాష్ట్రంలోని వివిధ ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణపుపనుల త్వరిత పరచేందుకు మంత్రులు అధికారుల ఉన్నతస్థాయి సమావేశం నేడు జరిగినది.

సెంట్రల్ సెక్రటేరియట్‌లోని ముఖ్యమంత్రి ఛేంబర్‌లో జరిగిన ఈ సమావేశానికి ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, ప్లానింగ్ మంత్రి, వ్యవసాయ మంత్రి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, రెవెన్యూబోర్డు సభ్యులు ప్లానింగ్ కార్యదర్శి, ఇరిగేషన్ స్పెషల్ చీఫ్ ఇంజనీరు, ఇరిగేషన్ చీఫ్ ఇంజనీరు హాజరయినారు.

ఈ సమావేశం తర్వాత పత్రికా ప్రతినిధులతో ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలోని వివిధ ఇరిగేషన్ ప్రాజెక్టులపని సమీక్షించబడినదని అన్నారు. ప్రాజెక్టుల నిర్మాణం త్వరితగతిన పూర్తిచేసే విషయం ప్రధానంగా పరిశీలింపబడినదని వివరించారు.

దక్షిణాఫ్రికాలో నిర్బంధంలో ఉన్నవారు

కేప్‌టౌన్, ఏప్రిల్ 22

అత్యవసరనిబంధనలక్రింద 94గురు తెల్లవారు 1451 మందిఆఫ్రికనులు 24 రంగుజాతులవారు నిర్బంధింప బడినారని దక్షిణాఫ్రికాప్రభుత్వ న్యాయ

నిర్ణీత వేళలకు రైళ్ళు రాకపోకలు

లక్ష్యాన్ని పాక్షికంగా సాధించారట

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22

రైల్వే వాడకందార్లకు సౌకర్యాలు, రైలు ప్రయాణాలలో భద్రత, భోజన ఫలహారాల సరఫరా, టికెట్లులేని ప్రయాణీకులు మొదలైన వాటికి సంబంధించిన సమస్యలను న్యూఢిల్లీలో మంగళ, బుధవారాలలో రైల్వే మంత్రి శ్రీ జగజీవన్ రామ్ అధ్యక్షతక్రింద జరిగిన జాతీయ రైల్వే వాడకందార్ల సలహా సంఘం సమావేశంలో చర్చించారు.

రైల్వేల నిర్వహణకు సంబంధించి నంతవరకూ సమీక్షా కాలంలో అంటే 1959 నవంబరు నుంచి 1960 ఫిబ్రవరి వరకూ పరిస్థితి సంతృప్తికరంగా వున్నదనీ, బొగ్గు ఎక్కింపు పరిస్థితి కూడా మెరుగైనదనీ ఆ సమావేశంలో వెల్లడించబడింది.

రైల్వేల ఉపమంత్రులు శ్రీ షానవాజ్ ఖాన్, శ్రీ ఎస్. వి. రామస్వామి, వ్యవసాయ ప్రతినిధులూ, పరిశ్రమల ప్రతినిధులూ, కేంద్ర మంత్రిత్వ శాఖల ప్రతినిధులూ, రైల్వే బోర్డు అధ్యక్షుడూ, సభ్యులూ యీ సమావేశానికి హాజరైనారు.

నిర్ణీత వేళల ప్రకారం రైళ్లు నడవడం విషయంలో నిర్ణయించిన లక్ష్యం కొన్ని రైల్వేలలో ఎక్స్‌ప్రెస్ రైళ్ళు, మెయిలు రైళ్ళ విషయంలో నూటికి 85 వంతులూ, పరియాణీకుల రైళ్ళవిషయంలో నూటికి90వంతులూ సాధించబడినదని ఆసమావేశంలో వెల్లడించబడింది. భారత రైల్వే లన్నింటిలోనూ ఆ లక్ష్యాన్ని పూర్తిగా సాధించడానికి కృషి జరుగుతుంది.

రైల్వేవాడకందార్లకు కొత్త సౌకర్యాలు కల్పించడానికీ, వున్న వాటిని మెరుగు పరచడానికీ సభ్యులు కొన్ని సూచనలు చేశారు. రైళ్ళలో రద్దీని గురించిన ప్రస్తావన కూడా వచ్చింది. ద్వితీయ ప్రణాళికా కాలం ఆఖరు నాటికి బ్రాడుగేజి, మీటరుగేజి రైలు మార్గాలు రెంటిలోనూ స్టీల్-మైళ్ళ సామర్థ్యం తొలి ప్రణాళికా కాలంలో కంటే నూటికి 24 వంతులు ఎక్కువ కాగలదని వెల్లడించబడింది.

రైళ్ళవేగం, రైళ్ళలో జరిగే దొంగతనాలు, సరుకుల రవాణాలో జాప్యాలు, నష్టపరిహారపు క్లెయిములు మొదలైన అంశాలను యీ సమావేశం చర్చించింది.

రు. 143 కోట్ల ఆహార ధాన్యాల దిగుమతి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22

1959-60లో రు. 143.64 కోట్ల విలువచేసే ఆహార ధాన్యాల భారత దేశము దిగుమతి చేసుకొన్నది. లోక సభలో శ్రీ డి. సి. శర్మ వేసినప్రశ్నకు ఆహార వ్యవసాయశాఖ ఉపమంత్రి శ్రీ ఎ. ఎమ్. థామస్ ఇచ్చిన సమాధానములో ఈ విషయాన్ని తెలియచేశారు.

పోయిన యౌవనము

మరియు ఆరోగ్యమును సంపాదించి మళ్ళీ తమ జీవితానందమును యోగ్యతను సంపాదించుకొనుటకు నేడే సుప్రసిద్ధ డాక్టరు చౌహాన్ గారితో వెంటనే సంప్రదించండి. డాక్టర్ గారు తమ 40 సంవత్సరాల దివ్యానుభవముతో నిరాశచెందిన వేలకొలది యువకులకు జీవించడానికి ఇచ్ఛను,ఉత్సాహాన్ని కలుగజేశారు. ఈ సువర్ణావకాశమువల్ల లాభముపొందండి. స్త్రీ పురుషులకు ఉన్న గుప్త వ్యాధులను గూడా నమ్మకంగా బాగుచేశారు.

సంప్రదింపులకు సమయాలు: ఉ॥ 8 గం॥ నుంచి రాత్రి 8 వరకు

కుల్దీప్ మెడికల్ హాల్, నాంపల్లిచమన్, పబ్లిక్ గార్డెన్ రోడ్ హైద్రాబాదు

లేట్, నవాబ్ సాలార్ జంగ్ బహదూర్ సేకరించిన నగల

నేటి నుండి 3 రోజులు వేలం

రిసీవర్, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఉత్తరువు ప్రకారము లేట్ నవాబ్ గారి సిటిప్యాలెస్‌లో వేలం వేయబడును. 4 రోజుల ముందుగా తనిఖీ చేసుకోవచ్చును. అమ్మకము యొక్క పూర్తి జాబితాకు సంప్రదించండి:

జె. మూసా & సన్స్ ప్రఖ్యాత, గవర్నమెంట్ & పబ్లిక్ ఆక్షనీర్స్ హైద్రాబాద్, ఫోన్ నెం: (5111)

శార్వరి సం॥ చైత్ర బ॥ త్రయోదశి రా 1-51 ఉ భా రా 2-25 ప వ 11-34 మొ: 1-13 వరకు (శాలివాహన శకము: 3-2-1882) 1960 ఏప్రిల్ 23 శనివారము

"దమము నిశ్రేయసము పుణ్యతమము ధర్మ సారమది వెలిగా ధర్మ సంచయంబు సిద్ధిబొందునె దమముతో బుద్ధి పొందుగనిన బొందని యున్నతుల్ గలవె యధిప!".

—భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్. నెం. 3280

1960 ఏప్రిల్ 23 శనివారము

క్షయరోగ నివారణ చర్యలు

ఈవారము క్రొత్తఢిల్లీలో క్షయ రోగ నివారణ సంఘముయొక్క యిరువది యొకటవ వార్షిక సమావేశము జరిగినది. దీనికి అధ్యక్షత వహించిన రాజ్‌కుమారి అమృతకౌర్ గారు చిరకాలము నుండి యీ రంగమున పనిజేయుచున్న అనుభవజ్ఞురాలు. ఆమె ఉపన్యాసములో ప్రస్తుతము క్షయ రోగ నివారణ కొరకు మన దేశములో తీసికొనబడుచున్న చర్యలను సమీక్షించుట జరిగినది. క్షయ రోగము రాకుండునట్లుగా టీకాలు వేయు ఉద్యమము మన దేశములో కొనసాగింపబడుచున్నది. ఈ ఉద్యమము సంతృప్తికరముగా నిర్వహింపబడుచున్నట్లు శ్రీమతి రాజ్‌కుమారి అమృతకౌరుగారు తెలిపినారు. సుమారు నాలుగు కోట్ల తొంబది లక్షల మందికి మన దేశములో గడచిన కొన్ని సంవత్సరాలయందు టీకాలు వేయుట జరిగినదని చెప్పినచో యీఉద్యమముయొక్క స్వరూపము వెల్లడికాగలదు.

క్షయ రోగమునకు చికిత్స చేయుటకొరకు మన దేశములో కొన్ని వైద్యశాలలు నెలకొల్పబడుచున్నవి. ఈ వైద్యశాలల స్థాపన కృషి తృప్తికరముగా జరుగుటలేదని శ్రీమతి రాజ్‌కుమారి గారు తెలిపినారు. ఆమె తన ఉపన్యాసములో యిచ్చిన వివరాలు గమనించదగియున్నవి. మొట్టమొదలు మన పంచవర్ష ప్రణాళికలో మూడు నూర్ల వైద్యశాలలు యేర్పాటు చేయవలెనని నిర్ణయింపబడియుండెను. తరువాత ఆ సంఖ్య నూట యెనుబదికి తగ్గించబడినది. అందులోగూడ యిప్పటి వరకు అరువది వైద్యశాలలు మాత్రమే స్థాపితమైనవి. ఇందులో కొన్ని సక్రమముగాను సమర్థవంతముగాను పని జేయుటలేదని శ్రీమతి రాజ్‌కుమారి అమృతకౌరుగారు అభిప్రాయపడియున్నారు. ఈ వైద్యశాలలో కొన్నింటియందు తగినంతమంది వైద్యులులేకపోవుటయు, కావలసిన సాధన సామగ్రి లేకపోవుటయు తాము గమనించినట్లు యీ సందర్భమున శ్రీమతిగారు తెలిపియున్నారు.

మొత్తముమీద మన దేశములో క్షయరోగ నివారణను గూర్చి ప్రత్యేక శ్రద్ధను తీసికొనవలసిన ఆవశ్యకత అత్యంతముగా కలదు కావున యీ రంగములో నిర్ణయించిన పథకాలు సమగ్రముగా అమలు జేయవలసియుండును. రెండవ పంచవర్ష ప్రణాళికలో మొత్తము నాలుగు వేల పడకలు యేర్పాటు చేయుటకు ఉద్దేశించగా, ఒక వేయి పడకలు మాత్రమే యేర్పాటు చేయుట జరిగినది. అనగా నాలుగవ వంతు పని మాత్రము జరిగినదన్నమాట ఈ నాలుగవ వంతు పనిగూడ ఉండవలసినంత సంతృప్తికరముగా లేదని శ్రీమతి రాజ్‌కుమారి గారు చెప్పుచున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యీ సమావేశములో చేయబడిన ప్రసంగాలలోని వివరాలు గమనించి, పనిని చురుకుగా జరిపించు యేర్పాటులు చేయవలసియుండును.

ఇతర దేశాలతో పోల్చినప్పుడు మన దేశములో క్షయ వ్యాధి చాల యెక్కువగా నున్నదని వెల్లడి కాగలదు. ఈ వ్యాధి అసంఖ్యాక ప్రజల ప్రాణాలను బలిగొనుచున్నది. ఈ వ్యాధికి చికిత్స కొరకు చాల డబ్బు ఖర్చు చేయవలసియుండును. కొద్ది ఆదాయాలు గలవారికి, క్షయవ్యాధికి చికిత్స జేయించుకొనుట అతి కష్టసాధ్యమైన కార్యము. అయిరోపా దేశాలలో వేయిమందిలో ఒకరికి మాత్రమే యీ వ్యాధి యున్నట్లు తెలియుచున్నది. కాని మన దేశములో వేయింటికి కనీసము పదమూడు, పదునాలుగు మంది యీ వ్యాధికి గురియగుచున్నారు. అనగా అయిరోపా దేశాలలో కన్న మన దేశములో యీ వ్యాధి పదునాలుగు వంతులు యెక్కువయన్న మాట. పట్టణాలలోను, పల్లెలలోను యీ వ్యాధి ప్రబలుచు, మన దేశములో అన్ని వ్యాధులకన్న యెక్కువ జన నష్టము కలుగజేయుచున్నదని చెప్పబడుచున్నది. ఆహారముయొక్క లోటుకూడ యీ వ్యాధి వ్యాప్తికి ఒక కారణము కావచ్చును. ఏమైనప్పటికిని భావి తరముల శ్రేయస్సును దృష్టిలో నుంచుకొని, దేశము యొక్క అభ్యుదయమును కాంక్షించి యీ వ్యాధి నిరోధమునకును, చికిత్సకును తగిన యేర్పాటులు జరుగవలసియుండును.

విజయవాడలో శ్రీ కె.వి. రంగారెడ్డివజ్రోత్సవం

జరుపుటకు ఆహ్వాన సంఘ నియామకం

విజయవాడ, ఏప్రిల్ 22

17-4-60 ఆదివారము ఉదయము శివాలయము వీధిలో పట్టణ యువజన కాంగ్రెసు కార్యాలయ భవన ప్రారంభోత్సవము ప్రధాన కార్యదర్శి శ్రీ గ్రంథి రఘునందనరావుచే మహోన్నతముగా జరుపబడింది. ప్రథమముగా భవన ప్రాంగణములో ఉపాధ్యక్షులు శ్రీ వక్కలగడ్డ గోవిందరావు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. తదనంతరము శ్రీ గెద్దామల్లి భార్జునరావు అధ్యక్షతను కార్యవర్గ సమావేశము జరిగింది. ప్రధానకార్యదర్శి శ్రీ వాంగ్రాడాసి పోతన్న కార్యాలయభవనమును అద్దెలేకుండా ప్రసాదించిన అధ్యక్షులు శ్రీ గెద్దా మల్లి భార్జునరావు ఉదారతను ప్రశంసిస్తూ అభినందించారు. అనంతరము అఖిలాంధ్ర ప్రజానాయకులు, ఉపముఖ్యమంత్రి అయిన శ్రీ కొండా వెంకటరంగారెడ్డి వజ్రోత్సవము విజయవాడలో అతివైభవోపేతముగా మే నెల 31వ తేదీన జరుపుటకు తీర్మానించడమైనది. యీ వజ్రోత్సవ ప్రాముఖ్యాన్ని వివరిస్తూ ప్రధాన కార్యదర్శి ఆంధ్ర ప్రజానీకానికి ఇలా విజ్ఞప్తి చేశారు. "యిలాంటి పుత్సవము దేశ సేవలో పండిన మహనీయులకే లభ్యమౌతుంది. శ్రీ రంగారెడ్డి రైతు బాంధవుడు, న్యాయశాస్త్ర కోవిదులు జాతీయోద్యమ పితామహులు విశాలాంధ్ర నిర్మాణములో వారి కృషి ఆంధ్రులకు ఆచంద్రార్కము స్మరణీయము అట్టి సుప్రసిద్ధ దేశసేవ ధురంధరుని సత్కరించుటలో శతాయుర్దాయ వర్ధమాన జీవులై వర్ధిల్లి ఆంధ్ర జాతిని చిరకాలము సేవించవలెనని ఆశించుటయే యీమహోత్సవ నిర్వహణలోని పవిత్ర సంకల్పము.

యీమహోత్సవసభకు అఖిల భారత కాంగ్రెసు సంఘాధ్యక్షులు శ్రీ నీలం సంజీవరెడ్డి అధ్యక్షత వహించుట ఆంధ్ర పురోభివృద్ధికి అలంకార ప్రాయము.

కేరళ గవర్నర్ శ్రీ బూర్గులరామకృష్ణారావును సభా ప్రారంభకులుగా ఆహ్వానిస్తున్నాము. వజ్రోత్సవనిధిని శ్రీ రంగారెడ్డికి సభాముఖమున సమర్పింప దలచాము.

ఆనిధి శ్రీరంగారెడ్డి పేర నిర్మించదలచిన విద్యార్థి వసతి గృహనిర్మాణమునకు వినియోగింపబడును. అమూల్యమైన వజ్రోత్సవసంచిక ప్రచురింపబడును. మహాసభకు అఖిలభారత సర్వాంధ్ర నాయకులు, కవిపండితప్రకాండులు, మహామహులంతా దయచేయవలసినదిగాఆహ్వానించుచున్నాం. కావున సర్వాంధ్ర ప్రజామండలి మాచేయు యీ పుత్తమ కార్యక్రమ నిర్వహణకు ఉచితరీతిని సహకరించి సహాయపడవలసినదిగాఅర్థించుచున్నాము. యీక్రింది వారితో ఆహ్వాన సంఘము ఏర్పాటు చేయడమైనది:-

అధ్యక్షులు: శ్రీ రాజామేకా రంగయ్యప్పారావు, ఎం.ఎల్.ఏ (ఆంధ్ర విశ్వవిద్యాలయ తాత్కాలిక వైస్ ఛాన్సలర్, కృష్ణాజిల్లా కాంగ్రెసు అధ్యక్షులు) కార్యదర్శులు: శ్రీ మిద్దే రామకృష్ణారావు, శ్రీ గ్రంథి రఘునందనరావు, శ్రీ వాంగ్రాడాసి పోతన్న, కోశాధికారి: శ్రీ కొలిశెట్టి హనుమయ్య, కార్యవర్గ సభ్యులలో చల్లపల్లి రాజాయార్లగడ్డ శివరాంప్రసాద్ (ఎం. ఎల్. ఏ) (కృష్ణాజిల్లా పరిషత్ అధ్యక్షులు) శ్రీ అల్లూరి బాపినీడు (ఎం. ఎల్. ఏ) (పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ అధ్యక్షులు), శ్రీ మేడూరి నాగేశ్వరరావు (ఎం.ఎల్.ఏ) (గుంటూరుజిల్లా పరిషత్ అధ్యక్షులు) శ్రీ నీలంరాజు వెంకట శేషయ్య (ఆంధ్రప్రభ సంపాదకులు) శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు (ఆంధ్రప్రదేశ్ శాసన సభాపతి), దుగ్గిరాల బలరామకృష్ణయ్య, మండల వెంకటకృష్ణారావు, కాకాని వెంకటరత్నం, పేట బాపయ్యప్ర భృతిప్రముఖులున్నారు.

(ఆ. వి)

బేసిక్ విద్యా కార్యక్రమ నిర్వహణ

జాతీయ మండలిని ఏర్పాటు చేయాలని సిఫార్సు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22

ఈమధ్య ఇక్కడ సమావేశమైన కేంద్ర విద్యాసలహామండలి శాలూకు బేసిక్ విద్య స్థాయీసంఘము బేసిక్ విద్యా కార్యక్రమాన్ని నిర్వహించడానికై ముఖ్యముగా మార్పిడి కార్యక్రమాన్ని కొనసాగించడానికిగాను శాశ్వతాధ్యక్ష కార్యదర్శులతో ఉన్న తాధికారాలు కలిగిన జాతీయమండలిని ఒక దానిని ఏర్పాటు చేయాలని సిఫార్సు చేసింది.

దేశములోని వివిధ ప్రాంతాలలో పనిచేస్తున్న కార్యకర్తలతో అనుసంధానాన్ని నెలకొల్పడములో జాతీయ మండలి తోడ్పడగలదని స్థాయీసంఘము అభిప్రాయపడింది.

తృతీయ ప్రణాళికా కాలములో బేసిక్ విద్యను ఎలా అభివృద్ధిపరచాలి అనేవిషయముకూడా స్థాయీసంఘం పరిశీలించింది. తృతీయ ప్రణాళికలో బేసిక్ విద్యాపథకాలకు తగినంత ద్రవ్యము కేటాయింపు అయే అవకాశము లేదుగనుక, ఇంతకంటే అధికముగా ద్రవ్య సహాయము లభించే వ్యవసాయము, గ్రామపరిశ్రమలు, ఖాదీ గ్రామోద్యోగమండలి కార్యకలాపాలు, మొదలైన వాటితో బేసిక్ విద్యాకార్యక్రమాన్ని సమన్వయపరచడానికి గల అవకాశాలను పరిశీంచే నిమిత్తము ఒక చిన్న బృందాన్ని ఏర్పాటు చేయాలనీ శ్రీ శ్రీమన్నారాయణ్, డాక్టరు ఎస్. డి. శర్మ, శ్రీ జి రామచంద్రన్, శ్రీ అవినాశిలింగం, శ్రీ డి పి. నాయర్, డాక్టరు పి డి. శుక్ల అభ్యర్థనలో సభ్యులుగా ఉండాలనీ, స్థాయీసంఘము సూచించింది.

దేశము అంతటా బేసిక్ విద్యా కార్యక్రమము ఎలా పురోగమిస్తున్నది 5 ఏళ్ళ కొకసారి సమీక్షించాలనీ, కాబట్టి, 1960-61లో ద్వితీయ సమీక్ష సాగించేందుకు చర్యలు తీసుకోవాలనిసభ్యులు అభిప్రాయపడ్డారు. నిర్బంధ ప్రాథమిక విద్యాకార్యక్రమ నిర్వహణ సందర్భముగా తెరిచే కొత్త పాఠశాలలన్నీ వీలైనంతవరకు బేసిక్ పాఠశాలలుగానే ఉండాలని స్థాయీసంఘము సూచించింది.

పట్టభద్రులుకాని బేసిక్ ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చే సంస్థలలో కొన్ని తగువిధముగా కృషి చేయలేకపోతున్నాయనే విషయాన్నికూడా సభ్యులు పరిశీలించారు. పరిసరాలలో ఉన్న పాఠశాలలకు సతతము మార్గదర్శకత్వము వహించేందుకు వీలుగా యీశిక్షణ సంస్థలలో ప్రతిదానికి ఒక విస్తరణశాఖను ఏర్పాటు చేయాలనీ స్థాయీసంఘము అభిప్రాయ పడింది.

విద్యార్థులను బి.టి.బి.ఇడి.వగైరా పరీక్షలకు తర్ఫీదుచేసే పోస్టు గ్రాడ్యుయేటు ఉపాధ్యాయ శిక్షణ సంస్థలన్నీ క్రమముగా పోస్టు గ్రాడ్యుయేటు బేసిక్ శిక్షణ కళాశాలల పద్ధతిలో నిర్వహణ అయేట్టు చూడాలనీ స్థాయీసంఘము సూచించింది.

రు. 10వేల దుర్వినియోగానికి ముగ్గురికి చెరీ ఐదేండ్ల కఠినశిక్ష

పోలీసు ఇనస్పెక్టరు జనరల్ కార్యాలయానికి సంబంధించిన కేసు

హైద్రాబాద్, ఏప్రిల్ 22

పోలీసు ఇనస్పెక్టరు జనరల్ ఆఫీసుకు చెందిన అకౌంట్సు ఆఫీసర్ రాయ్ లక్ష్మీధర్ ప్రతాప్ అకౌంటెంట్ టి. వి. నారాయణ క్యాష్ బుక్ కీపర్ జైరామ్‌క్రిష్ణకు చెరీ అయిదు సంవత్సరాల కఠిన శిక్ష విధించబడినది. పోలీసువారల వితంతువులు, వారి పిల్లల విద్య, క్రీడలకై ఆర్థిక సహాయాన్నిచ్చే నిమిత్తం ఏర్పరచబడిన నిధినుండి రు. 10881 వీరు దుర్వినియోగము చేశారన్న ఆరోపణపై వీరు ఏడవ నగర మెజిస్ట్రేట్ కె. వి. ఎల్. నరసింహారావుచే విచారింపబడినారు.

దక్షిణాఫ్రికా వర్ణ విచక్షణ విధానం

ఆంధ్రబ్రాహ్మసమాజ సమ్మేళనం తీవ్ర నిరసన

చీరాల, ఏప్రిల్ 22

ఈనెల 15,16,17 తేదీలలో చీరాలలో జరిగిన ఆంధ్ర బ్రహ్మ సమాజ సమ్మేళనము సందర్భములో 16 వ తేదీన జరిగిన మహాసభలో దక్షిణాఫ్రికాలో జరుగుచున్న రంగుజాతుల హింసాకాండను తీవ్రంగా నిరసించుతూ తీర్మానించారు. దక్షిణాఫ్రికా శ్వేతజాతుల చర్య మానవత్వానికే కళంకాన్ని ఆపాదిస్తున్నదనీ, ఏ దేశములో పుట్టినా, ఏ రంగు కలవాడయినా మానవులందరూ సోదరులేనని ఒక్కడే దేవుడు, ఒక్కటే జాతి, ఒక్కటే ప్రభుత్వమన్న ఆశయాన్ని సాధించడానికి విజ్ఞులెల్లరు ప్రయత్నించాలని మిత్రరాజ్యసమితి ఇంకనూ శ్రద్ధతీసుకొని ఈదురంతాన్ని అంతంచేయాలని తీర్మానాన్నిప్రతిపాదిస్తూ శ్రీ అక్కల కోటయ్య చెప్పారు. పలువురు పెద్దలు మాట్లాడిన పిదప తీర్మానం ఏకగ్రీవముగా ఆమోదించబడింది. సభకు బ్రహ్మ ధర్మానుష్ఠానపరులు శ్రీ ఆకురాతిచలమయ్య అధ్యక్షతవహించారు అణ్యస్త్రాలను నిషేధించి ప్రపంచ వినాశనాన్ని తప్పించాలని అగ్రరాజ్యాలు చేస్తున్న కృషికి హర్షాన్ని తెలియజేస్తూ ప్రజానీకంయావత్తూ నిరాయుధీకరణ విధానాన్ని బలపరచాలని ఈకార్యం సఫలం కావాలని భగవంతుని ప్రార్థిస్తూ మరొకతీర్మానం కూడ కావించబడింది.

ఉత్తమ సాహిత్యాన్ని ప్రచురించవలసిన అవసరాన్ని గూర్చి ముఖ్యముగా మతసామరస్యాన్ని కోరుతున్న బ్రహ్మధర్మమును గూర్చిన పుస్తకముల ప్రచురణ గూర్చి మరికొన్ని తీర్మానములు కూడ గావించబడినవి.

చీరాల మునిసిపల్ గరల్స్‌హైస్కూలులో చక్కగా అలంకరించబడిన పందిరియందు 15 వ తేదీ ఉదయము నుంచి సమ్మేళన కార్యక్రమం ప్రారంభమయినది శ్రీ ఆకురాతిచలమయ్య ఉదయం 8 గంటలకు ఈశ్వరోపాసన జరిపారు. ఆతర్వాత మధ్యాహ్నము ఒంటిగంటకు శ్రీ పాలపర్తి నరసింహము ఆధ్వర్యాన బ్రహ్మసమాజ పురోభివృద్ధికి చేయవలసిన కార్యక్రమాన్ని గూర్చి గోష్ఠిజరిగింది. 5 గంటలనుండి శ్రీ మతి ఎస్.వి. హనుమాయమ్మ అధ్యక్షతన మహిళా సభ జరిగింది శ్రీమతి కంభంపాటి సుగుణ మహాలక్ష్మమ్మ సభనుప్రారంభించారు. సగుణ మహాలక్ష్మమ్మగారు మన భారతజాతి ఉన్నతి పొందాలంటే పురుషులకంటె కూడ స్త్రీలకే విద్య ఎక్కువ అవసరమని చెప్పారు. విద్యతోపాటు సౌశీల్యత, భగవచ్ఛక్తి కూడ స్త్రీలకెక్కువ అవసరమన్నారు. అధ్యక్షురాలు శ్రీమతి సుబ్బాయమ్మ స్త్రీలు మానసికంగా శారీరకంగా ఆధ్యాత్మికంగా కూడ వృద్ధికి రావాలని చెప్పారు. కుమారి కె. రాణి మొదలగువారు ఉపన్యసించారు.

16వ తేదీ ఉదయం శ్రీ పాలపర్తి నరసింహం ఈశ్వరోపాసనగావించారు తల్లాప్రగడ ప్రకాశ రాయుడు గారు "సత్యమేవజయతే" పతాకాన్ని ఎగురవేశారు. 5 గంటలకు జరిగిన మహాసభకు శ్రీ ఆకురాతి చలమయ్య అధ్యక్షత వహించారు. శ్రీ అక్కల కోటయ్య ఆహ్వానసంఘ పక్షమున స్వాగతము చెప్పారు. శ్రీ పున్నావఝుల సీతా రామ బ్రహ్మం, శ్రీ కె. తారకం, శ్రీ ప్రకాశరాయుడు ఉపన్యసించారు. ఆధ్యాత్మిక విషయములలో పూర్వం పరిపంచ మంతటిలో భారత దేశము అత్యున్నతస్థితిని పొంది యున్నదని, మరల అట్టి సంపదను ఎక్కువగఆర్జించి ప్రపంచానికి అందివ్వాలని వారి ఉపన్యాసాలలో చెప్పారు.

17వతేది సాయంత్రం 5 గంటలకు చీరాల ఈ పూరుపాలెం సమాజముల స్వర్ణోత్సవంమహాసభ ప్రారంభమైంది సభకు శ్రీ లేకుమళ్ళ రామారావు అధ్యక్షత వహించారు. శ్రీ తెలికచెర్ల ప్రకాశం సభను ప్రారంభం చేశారు. సభలో శ్రీ పాలపర్తి నరసింహం, శ్రీ ఆకురాతి శ్రీ రాములు గార్లకు సన్మానంజరుపబడింది. స్వర్ణోత్సవ సంఘపక్షమున శ్రీఅక్కల కోటయ్య నివేదికను సమర్పించారు. శ్రీ పెండెం కృష్ణారావు సన్మానపత్రం చదివారు. శ్రీ మల్లెల కోటేశ్వరరావు సన్మాన సంఘ పక్షాన సూతన వస్త్రములను, ఖద్దరు శాలువలను పెద్దలయిన నరసింహం ప్రభృతులకు సమర్పించారు శ్రీ తారకం పండిత శివనాథశాస్త్రి రచనల ఆంధ్రీకరణను శ్రీనరసింహంకి కృతిసమర్పణ చేశారు. ప్రత్తి శేషయ్య, శ్రీ జాస్తి వేంకటరత్నయ్య, శ్రీ ప్రకాశరావు, డు ప్రభృతులు స్వర్ణోత్సవ ప్రాధాన్యమును వివరించారు. ప్రతిరోజు రాత్రి 8గంటలనుండిపిల్లల వినోదకార్యక్రమములు జరుపబడినవి. స్టువర్టుపురంసాల్వేషన్ ఆర్మీహైస్కూలు విద్యార్థి విద్యార్థినులు, పేరాల ఆంధ్రరత్న మునిసిపల్ హైస్కూలు విద్యార్థులు ఉపాధ్యాయులు జాండ్రపేట కళాసమితివారు, మార్కండేయ కళాసమితివారు యీ ప్రదర్శనలలో పాల్గొని బూరెల మూకుడు, సోదె, లోభి, చెవిటి మహాలోకం మారిన మనసు, జీవించాలంటే, ఏకలవ్యనాటికలు, కలువలరేడు, వసంతగానం, చింతగింజ దృశ్యాలు ప్రదర్శించారు. శ్రీ నంద జగదీశ్వరరావు వందన సమర్పణచేశారు. శ్రీ గోగులపాటి వెంకయ్య, స్వామినీతారాం, శ్రీగాడిచర్ల హరిసర్వోత్తమరావుగార్ల మృతికి సంతాపాన్ని తెలియజేస్తూ తీర్మానాలు గావించబడినవి. ఆంధ్రదేశంలో పలు ప్రాంతాలనుండి సభలకు ప్రతినిధులు వచ్చారు.

ప్రభుత్వం దగ్గర తీసుకున్న అప్పుల దుర్వినియోగం

కొందరు చేస్తున్నారని మంత్రి లక్ష్మణ్ వెల్లడి

గుంటూరు, ఏప్రిల్ 22

గుంటూరుజిల్లాలో ఇండస్ట్రియల్ ఎస్టేట్ నెలకొల్పటానికి రెండవ పంచవర్ష ప్రణాళికా కాలంలో వీలు పడదనీ, దానికి కారణం ప్రత్యేకించబడిన మొత్తం వ్యయమయిందనీ కానిఅందుకు కావలసిన పని కొంత ఇక్కడ జరిగింది కాబట్టి మూడవ పంచవర్షప్రణాళికా కాలంలో ఈపారిశ్రామికఎస్టేట్ ఇక్కడ నెలకొల్పబడవచ్చుననీ శ్రీ కొండా లక్ష్మణ్ (లఘు పరిశ్రమల మంత్రి) భారత వాణిజ్య మండలి కార్యాలయములో మాట్లాడుతూ అన్నారు.

మంత్రికి శ్రీ ఉప్పుటూరి వెంకటపున్నయ్య వాణిజ్య మండలి తరపున వినతిపత్రాన్ని సమర్పించారు. శ్రీ పి. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ కొత్త పరిశ్రమలు నెలకొల్పటానికి ఎందరో ఉత్సాహంగాఉన్నా, దిగుమతి కోటాలైసెన్సులు ఆలస్యంగా వస్తున్న కారణంగా ముడిసరకు సరఫరా విషయములో ఎంతో ఇబ్బందులు పడవలసి వస్తున్న కారణంగా ఆంధ్రలో కొత్త పరిశ్రమల స్థాపన అంతగా జరగడం లేదని అన్నారు. అంతేగాక ఆంధ్రకు, మద్రాసుకు కలిసి ఒకే జాయింట్ చీఫ్ కంట్రోలర్ ఉండడం వలన అలాగే రెంటికీ కలిపి ఒకే దిగుమతి కోటా ఉండటం వలన పరిస్థితులుఆశాజనకంగా లేవన్నారు.

అనంతరం శ్రీ దామెర్ల రమాకాంత రావు (ఎం.ఎల్.సి.) మాట్లాడుతూ వర్తక-వ్యాపారసంస్థలుస్థాపించటంలో మనవారు ముందుకు వస్తున్నారు గాని పరిశ్రమలు నెలకొల్పటానికి ముందుకు రావటంలేదని అది విచారకరమైన విషయమనీ అన్నారు. అది అలాఉండగా మనం ఏ సంస్థ నెలకొల్పినా దానితో సంబంధంగలవారి విశ్వాసాన్ని సంపాదించుకొనేవిధంగా మనము ఆయా సంస్థలను నడుపాలనీ అన్నారు.

మంత్రి శ్రీ కొండాలక్ష్మణ్ మాట్లాడుతూ, ప్రభుత్వం దగ్గరనుండి తీసుకొన్న అప్పులు కొందరు దుర్వినియోగంచేస్తున్నారనీ, ఈదుస్థితి తొలగిపోవాలనీ, లేకపోతే కఠినచర్య తీసుకొన బడగలదనీ లఘు పరిశ్రమల స్థాపనకు ప్రోత్సాహం గలిగించటానికి ప్రభుత్వం అన్నిరకాల సౌకర్యాలు గలిగిస్తుందనీ, కేంద్ర ప్రభుత్వము గ్రామీణ ప్రాంతాల్లో గూడ పారిశ్రామిక ఎస్టేట్లను నెలకొల్పటానికి పూనుకొన్నదనీ అన్నారు.

ఆంధ్రకు, మద్రాసులకుకృషి దిగుమతి లైసెన్సులను ఇచ్చే ఏర్పాటుకు, స్వస్తిజరగాలని తమ వ్యక్తిగతాభిప్రాయమనీ, ఈ విషయంలో తాము గట్టిగా ప్రయత్నిస్తామనిమంత్రిఅన్నారు. "దక్షిణాది అంటే మద్రాసు అనే భావం. ఈ భావం తొలగిపోవాలి. ఢిల్లీ వర్గాలలో దక్షిణాన ఆంధ్రగూడ ఉన్నదనే భావాన్ని వారి స్ఫురణకు తీసుకొనిరావాలి. ఇందుకు భారత వాణిజ్యమండలిలాంటి వర్తక సంస్థలు గూడా తగినవిధంగా కృషిచేయాలి. ఆంధ్రప్రాంతం పారిశ్రామికంగా వెనుకబడ్డదిగనుక ఆలోటుపూర్తిచేయడానికి అటుప్రభుత్వం, ఇటు వ్యాపారస్తులు, వర్తకసంస్థలు పూనుకోవాలి" అనిగూడా మంత్రి ఉద్ఘాటించారు.

పంజాబువంటి మిగతా రాష్ట్రాలలో జరుగుచున్న పారిశ్రామిక పురోగమనాన్ని స్వయంగా చూచి, విశేషాలు తెలుసుకొని తద్వారా మనం గూడా మనరాష్ట్రంలోలఘుపరిశ్రమలనేకం స్థాపించటానికి వీలుగా, ప్రభుత్వమే పారిశ్రామిక యాత్రిలను ఏర్పాటుచేయనున్నదనీ, ఈ సందర్భములో అయ్యేఖర్చులో చాలావరకు ప్రభుత్వమే భరిస్తుందనీ,డబ్బుగూడా మంజూరు అయిందనీ, కనుక ఎం. ఎల్. ఏ.లు, ఎం. ఎల్. సి లు పారిశ్రామికవేత్తలు ఈ సదవకాశాన్ని జారవిడుచుకోరాదని మంత్రి శ్రీ కొండాలక్ష్మణ్ చెప్పారు కేంద్ర ప్రభుత్వమువారు అవలంబిస్తున్న ప్రస్తుత దిగుమతి, ఎగుమతి విధానంలో సవరణ జరగాలని, దిగుమతిలైసెన్సులు దిగుమతి కోటాలు వీని విషయంలో వచ్చేదరఖాస్తులను పరిశీలించటానికి ఆంధ్రప్రదేశ్‌కు ఒక ప్రత్యేక అధికారి నియమింప బడాలనీ మంత్రి అన్నారు.

భారత వాణిజ్యమండలికార్యదర్శి శ్రీ కె, సాంబశివరావు వందన సమర్పణ గావించారు.

దగ్గుపాడు కాల్వ పథకం

దగ్గుపాడు కాలవ పథకాన్ని ప్రభుత్వము అమలుపరుచుటకై అనుసరించదగు కార్యక్రమాన్ని రూపొందించే సందర్భములో శ్రీ ప్రగడ కోటయ్య (ఎం ఎల్.ఏ) అధ్యక్షతన జిల్లా శాసన సభ్యులు శ్రీ సరస్వతీ పిక్చర్ ప్యాలెసులో ఒక సమావేశం జరిపారు.

గుంటూరు,తెనాలి, బాపట్లతాలూకాలలో సుమారు 70 గ్రామాలకు త్రాగటానికి నీరు ఈ కాలవ పథకం అమలు జరిగినచో లభ్యం కాగలదనీ అంతేగాక అదనంగా 1,74,000 ఎకరాలు సాగు కాగలదనీ, కాన యీ రెండు ముఖ్యాంశాలను ప

ది హైద్రాబాద్ సెంట్రల్ సహకారసంఘ యూనియన్ లిమిటెడ్.,
గన్‌ఫౌండ్రి, హైద్రాబాద్.

ప్రకటన

ఇదివరలో హైద్రాబాద్ కోఆపరేటివ్ ట్రైనింగ్ కాలేజిలో జరిగిన పరీక్షలయందు గెలుపొందని అభ్యర్థులందరికి ఇందుమూలముగా తెలియజేయడ మేమనగా, సదరు పరీక్షలు ఆఖరిపర్యాయము 1960 సం॥ జూన్ 20 వ తేదీనుండి జరుగును. ఈ పరీక్షలకు హాజరు కాదలచిన అభ్యర్థులందరు యీ క్రింద సంతకము చేసినవారికి రు. 10/- మనియార్డరునూ మరియు సవిస్తరముగా నింపిన దరఖాస్తుఫారములునూ 1960 సం॥ మే 31 వ తారీఖులోపల అందునట్లు పంపవలెను.

అభ్యర్థులు ప్యాసుకాని సబ్జెక్టులలో తిరిగి పరీక్షకు కూర్చొనుటకు యిది ఆఖరి అవకాశమని ఇందుమూలముగ గుర్తింపవలెను. 1961సం॥ నుండి యీ పరీక్షలు నూతన సిలబస్ ప్రకారము జరుగును.

నియమిత దరఖాస్తు ఫారములు యీ క్రింద సంతకము చేసినవారికి 0-15 న. పై. పంపిన పొందగలరు. పోస్టేజి అధికము.

హైద్రాబాద్ తే॥ 16-4-1960 } సం॥ టి. యస్. పిళ్ళై, కార్యదర్శి.

నేటి రాత్రి నేటి రాత్రి

కుటుంబములకు ఉత్తమ వినోదము నూతనము చిత్రరాజము

-: తారాగణం :-

* జమున, * జగ్గయ్య, * రేలంగి, * గుమ్మడి, * గిరిజ, * కన్నాంబ, * రమణారెడ్డి, * మీనాకుమారి.

దర్శకత్వం: కె. బి. నాగభూషణం, సంగీతం: అశ్వత్థామ అండ్ హన్మంతరావు.

సాగర్ హైద్రాబాద్ — రాజేశ్వర్ సికింద్రాబాద్.

ఆటలు: 2-30, 6-00, 9-30 గం॥

రాజరాజేశ్వరి వరంగల్.

(Trupix) ఈస్టుఇండియా రిలీజ్.

నేటిరాత్రి నేటిరాత్రి

ము వీస్టార్సు వారి:

బ్యాంక్ మేనేజరు

ప్రభాత్ & అలంకార్
హైద్రాబాద్ సికింద్రాబాద్.

(Trupix) —జ్యోతి డిస్ట్రిబ్యూటర్స్ రిలీజ్

ఇదివరలో ఎన్నడూ కనివినటువంటి మహత్తరమైన శాస్త్రీయగాథ.

ది మిస్టీరియన్స్

(గొప్ప స్క్రీన్ కలరులో)

ప్లాజా టాకీస్- సికింద్రాబాద్.

(Screen) ఫోన్: 6555.

రేడియో కార్యక్రమం

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

ఏప్రిల్ 24 ఆదివారం

ఉ॥ 6-30 సుప్రభాత్ (ఎ.ఆ), 6-40 భక్తిరంజని, 7-00 తె-వా, 7-15 సంస్కృత కార్యక్రమము 7-30 గోవిందరావ్ దస్తాలే, 7-45 సంగీత శిక్షణ 8-00 ఆం.వా, 8-15 హిం.వా. 8-30 వాద్యగోష్ఠి (ఎ.ఆ), 8 45 పిల్లలకు కొత్త పాటలు (ఉర్దూ) 9-00 "బచ్చోంకేలియే" పిల్లలకు (ఉర్దూ) 9-30 గోవిందరావ్ దంతాలే; ఖయాల్ 9-45 సూర్‌దాస్ కే భజన్ (ఎ.ఆ), 10-00 అఖిల భారత సంగీత కార్యక్రమము 11-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 చిత్రజగత్ (ఎ.ఆ) 1-00 రంగవల్లి, స్త్రీల కార్యక్రమము 1-30 విశ్వవిద్యాలయాలకు (విజయవాడ నుండి రిలే) 1-50 తె-వా, 2-00 ఎల్. రాయన్న: క్లారినెట్ 2-10 ఉ. వా, 2-20 శాలవినోదం చిన్న పిల్లల కార్యక్రమము 3-0 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

సా॥ 6-00 స్థానికప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 నగర వాణి, 7-00 తె. వా, 7-15 కన్నడ శ్రోతలకు 7-30 బీస్ వర్షుకే బాద్ నాటిక (హిందీ), లీలా ఫన్సాల్‌కర్ 8-00 చిత్రసీమ (ఆ), నేటి సమస్యలు 8-45 గోవిందరావ్ దస్తాలే: అయాల్ జైత్‌కల్యాణ్ 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 సుగమ సంగీత గోష్ఠి 10-00 గోవిందరావ్ దస్తాలే: ఖయాల్ నంద్ 10-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి

హైదరాబాదు-బి

42.02 మీ (7140 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె. 8-45 వయొలిన్ త్రయము: నిలయ విద్వాంసులు 9-30 పత్రికా సారసమాప్తి.

30.86 మీ (9720 కిలోసై)

మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె, 2-10 శాస్త్రీయ సంగీతము (ఆ), 2-20 హైదరాబాద్ ఎ వలె 3-00 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

60.12మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె 6-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-00 తె- వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 వయొలిన్ యుగళం (ఎ.ఆ), కె. ఎస్. వెంకటరామయ్య: 8-00 హైదరాబాద్ ఎ వలె 9-15 కాస్త్రీయసంగీతము (ఆ), 9-30 హైద్రాబాద్ ఎ వలె, 10-30 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

విజయవాడ

857.1మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం. ప్రసార విశేషాలు, వాద్య సంగీతం 6-40 భక్తిరంజని: వెంకటాద్రిస్వామి కీర్తనలు 7-00 తె-వా, 7-15" అమరవాణి" సంస్కృతకార్యక్రమము. వేదపఠనము: కప్పగంతుల వెంకటేశ్వరశాస్త్రి, స్వీయకవిత: పిళుపాటి సుబ్రహ్మణ్యశాస్త్రి 7-30 ఆకాశవాణి వాద్యబృందము 7-45 సంగీత శిక్షణ 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 పాలవెల్లి, చిన్నపిల్లల కార్యక్రమము పాపల్లారా రారండి చిలుక చెప్పిన కథలు: పేదరాశి పెద్దమ్మ కథ, చిలకమ్మపెళ్ళి, జానపదగేయం, ఇకచాలు 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 టి ఆర్. సుబ్రహ్మణ్యం 1-00 ద్వారం వెంకటస్వామి నాయుడు: వయొలిన్ 1-30 రేడియో కళాశాల, కృతి స్వీకారము, నాటిక నిర్వహణ: వ్యవసాయకళాశాల విద్యార్థులు, బాపట్ల, బృందగానం 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానికప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె. వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 ఉభయకుశలోపరి, శ్రోతల ఉత్తరాలకు జవాబులు 7-40 లలిత సంగీతం: అప్పనభొట్ల వరప్రసాద్, 8-00 టి. ఆర్. సుబ్రహ్మణ్యం 8-30 (ఢిల్లీనుండి రిలే, 8-45 ఎన్. సి. వసంతకోకిలం 9-00 ఆం. వా, 9-15 లలితసంగీతం: అప్పనభొట్ల వరప్రసాద్ 9-30 కోకా సత్యవతి: వీణ, క్రొవ్విడి హనుమంతరావు: మృదంగం 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

అల్జీరియాకు ఇరాక్ సహాయం

బగ్దాద్, ఏప్రిల్ 22

అల్జీరియన్ జాతీయ వాదులకు ఇరాక్ 20 వేల స్టెర్లింగ్‌లను ఇవగలదు. పూర్వంకన్నా అధికంగా ఆయుధాలను సరఫరాచేయడమేకాక ఫ్రాన్సుపై ఆర్థిక రాజకీయ బాయికాట్‌ను కొనసాగింపగలదు.

వ్యవసాయదార్లకు పరపతి సౌకర్యం

హైద్రాబాద్, ఏప్రిల్ 22

వ్యవసాయదార్లకు పరపతి సౌకర్యాన్ని విస్తరించడానికై పైలట్ పథకాన్ని అమలు పరచడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిశ్చయించింది ప్రతి జిల్లా నుంచి ఒక సమితి బ్లాకును తీసుకొని దానిలోని పది గ్రామాలలో యీ పథకం అమలు జరుపబడుతుంది.

వ్యవసాయోత్పత్తిని పెంపొందింపజేసే తలంపుతో, భూకామందులవద్ద నుంచి సేద్యం నిమిత్తం భూమిని కౌలుకు తీసుకునే సన్నకారు రైతులకూ లేదా కౌలుదార్లకు వారు, గ్రామస్థాయిలో ప్రతి కుటుంబం కొరకూ రూపొందించబడిన ఉత్పత్తి ప్రణాళిక ననుసరించి అధికోత్పత్తిని సాధించడానికి అనువుగా ఆర్థిక సహాయానివ్వడానికి భారత ప్రభుత్వం ఒక పథకాన్ని రూపొందించింది. ఈ పథకాన్ననుసరించి ఇటువంటి ఉత్పత్తి ప్రణాళికలు ప్రతి రాష్ట్రంలో కూడా పెద్ద ఎత్తులో సిద్ధం చేయబడాలి అభివృద్ధి బ్లాకులు, గ్రామాల సంఖ్య మొదలైన అంశాలను ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయించుకుంటాయి. ఈ పైలట్ ప్రాజెక్టు నిమిత్తం ఎన్నిక చేయబడే గ్రామాలలో కొంతకాలం నుంచి పనిచేస్తున్న సహకార సంఘాలు వుండటం అవసరం. సభ్యుల కొరకు ఉత్పత్తి ప్రణాళికలు, గ్రామ సేవకులు, బ్లాకులోని ఇతర సమాజాభివృద్ధి సిబ్బంది సహాయంతో గ్రామ సంఘాలచే రూపొందింపబడాలి. అనధికార ప్రముఖులు, సంస్థల సహకారంతో ఈ పథకం అమలు జరుపబడుతుంది.

ఈ పైలట్ పథకం యొక్క కొన్ని ముఖ్యాంశాలు.

దిగువ విషయాలు ఆధారంగా తీసుకుని గ్రామం వ్యవసాయోత్పత్తి కార్యక్రమాన్ని రూపొందించుకుంటుంది.

1. పంటకాలువల్లో సహా నీటి పారుదల సదుపాయాలను పూర్తిగా వినియోగించుకోవటం. లాభంపొందే వారు వీటిని సక్రమంగా నిర్వహించుకునేట్టు చూడటం. 2. గ్రామంలో మేలిరకం విత్తనాలను విరివిగా నిల్వ చేయటం, డబ్బు ముందుగా చెల్లించలేని వారికి యీ విత్తనాలు సప్లయి చేయటం. 3. ఎరువులు తగినంతగా సప్లయి చేయటం. 4. గ్రామంలో పశువుల పెంట, పచ్చి ఎరువును తగినంతగా ఏర్పాటు చేసుకోవటం. 5. పొలం గట్లను గట్టిగా నిర్మించుకోవటం.

ఈ గ్రామ వ్యవసాయోత్పత్తి కార్యక్రమాన్ని సహకార మార్కెటింగుతో పొందిక పరచాలి.

ఉత్పత్తి కార్యక్రమమూ, ఇతరదీనికి సంబంధించిన విషయాలు ఆధారం చేసుకుని సెంట్రల్ బ్యాంకులు గ్రామ సహకార సంఘాలకు స్వల్పగడువుకు, మధ్యకాలపు గడువుకు అప్పులు ముఖ్యంగా మేలిరకం విత్తనాలకు, ఎరువులకు అడ్వాన్సులు ఇస్తారు.

ఈ ప్రాజెక్టులన్నింటిలో సెంట్రల్ బ్యాంకులకు, సమాజాభివృద్ధి, అధికారులకు మధ్య అన్ని స్థాయిలలో సన్నిహిత సహకారం వుండాలి.

రాష్ట్రంలో యీ ప్లానులు నికరముగా అమలు పరచటంలో బి.డి.ఒ. ద్వారా పంచాయతీ సమితి బాధ్యత కలిగి వుంటుంది.

ఆల్విన్ ఫ్యాక్టరీని తీసుకోవాలనే సూచన

రాష్ట్ర ప్రభుత్వానికి కొత్త సమస్య

హైద్రాబాద్, ఏప్రిల్ 22

ఆల్విన్ మెటల్ వర్క్సును ప్రభుత్వము తీసుకోవాలని రాష్ట్ర శాసన సభ యొక్క అంచనాల సంఘం ఈ మధ్య చేసిన సూచన ప్రభుత్వానికి ఒక సమస్యను తెచ్చిపెట్టింది

సమస్యల్లా కేవలం ఆల్విన్ మెటల్ వర్క్సు దేకాదు, పూర్వపు హైద్రాబాదు ప్రభుత్వంపారంభించిన అన్ని పరిశ్రమలు అలాగే వున్నవని అధికారవర్గాలు అభిప్రాయపడుతున్నవి.

ఈ పరిశ్రమలపైన మేనేజింగు ఏజెన్సీని పొందిన కంపెనీలు వాటి హక్కుల రక్షణను పొందాయని, రాష్ట్రప్రభుత్వం మాత్రం తనహక్కుల రక్షణవిషయంలో అంత మెలకువ చూపలేదనికూడ ఈ వర్గాలు అభిప్రాయపడుతున్నవి, ప్రజల హక్కుల రక్షణ దృష్ట్యా కొత్తఒప్పందంచేసుకొనుటకు వీలుగపూర్వపుఒప్పందాలనుల్లంఘిస్తూ ఒక సాధారణ శాసనాన్ని ప్రభుత్వం చేయవచ్చునికూడ భావింపబడుతున్నది

ఒప్పందాలు (కాన్‌ట్రాక్స్) కేంద్ర రాష్ట్రప్రభుత్వాలకు రెంటికి చెందిన విషయం కాబట్టి ఈ విషయంలో కేంద్రప్రభుత్వ ఆమోదం పొందడం మరోసమస్య కాగలదని ఒక అధికారి తెలిపాడు.

కేంద్ర ప్రభుత్వం తన విధానాలకు ఎంతవరకు కట్టుబడి ఉండేది లేదా ఇరుపక్షాలలో ఎటువైపు మొగ్గు చూపేది ఇంకా తెలియదని కూడ ఆ అధికారి తెలిపాడు.

సంక్షిప్తవార్తలు

గూడ్స్‌బండి దోపిడి

భోపాల్, ఏప్రిల్ 22: గత రాత్రి 15నుండి 20మంది వరకూగల దొంగల జట్టు ఢిల్లీవెడుతున్న ప్రత్యేక గూడ్సు బండిని జార్ఖండ స్టేషన్ సమీపంలో ఎదురై బండిలో ఏదో యాంత్రిక లోపం కల్గించి దాని నడ్డగించి 9 వేగన్లను పగలగొట్టి అందున్న వస్తువుల్ని అపహరించి పరారి అయినారు.

జీవిత భీమా కార్పొరేషన్ ఉద్యోగుల సమ్మె

త్రివేండ్రం, ఏప్రిల్ 22: జీవిత భీమా కార్పొరేషన్‌కు చెందిన సుమారు 300 మంది ఉద్యోగులు కార్పొరేషన్ అసిస్టెంట్ డివిజనల్ మేనేజర్ ఒకరు ఒకఉద్యోగిని తిట్టినందుకు నిరసనగా మొన్న సమ్మె చేశారు.

వ్యవసాయ భూములపై ఎస్టేట్ సుంకం వసూలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22: పశ్చిమ బెంగాల్, ఒరిస్సా, జమ్ము-కాశ్మీర్ మినహా మిగిలిన రాష్ట్రాలలో వ్యవసాయభూములపై ఎస్టేట్ సుంకాన్ని వసూలుచేయడానికి ఉద్దేశించిన ఒక బిల్లును నిన్న లోకసభలో ఆర్థికమంత్రి శ్రీ మురార్జీ దేశాయ్ ప్రతిపాదించారు.

ఢిల్లీలో జాతీయ రక్షణ కళాశాల ఏర్పాటు

బ్రిటన్‌లోని ఇంపీరియల్ రక్షణ కళాశాల ప్రాతిపదికపై జాతీయ రక్షణకళాశాల ఒకటి ఏప్రిల్ 27 బుధవారంనుండి న్యూఢిల్లీలో పనిచేస్తుంది. ప్రధాని నెహ్రూ ప్రారంభోత్సవంచేసే యీకళాశాల దేశరక్షణ సమస్యలపై సర్వీసు మరియు సివిలియన్ ఆఫీసర్లకు శిక్షణయిస్తుంది.

గృహ శాస్త్ర నిపుణులు

గృహశాస్త్ర నిపుణుల మూడురోజుల సమావేశం బహుళార్థక, హయ్యర్ సెకండరీపాఠశాలలు, విద్యావికాస ప్రాజక్టులలోగృహశాస్త్రంలో శిక్షితులైన ఉపాధ్యాయులు లభించేటట్లు ప్రత్యేక చర్యల్ని గైకొనాలని సిఫార్సుచేసింది.

అప్రోప్రియేషన్ బిల్లు ఆమోదం

రాజ్యసభ 1960-61 సంవత్సరపు భారత ప్రభుత్వ బడ్జెట్‌లో రు. 7758 కోట్లు అప్రోప్రియేషన్‌కు అంగీకరించి అప్రోప్రియేషన్ బిల్లును లోక సభకు తిరిగిపంపింది.

ఆఫ్రికా పట్టణాలపై దాడి

కేప్‌టౌన్, ఏప్రిల్ 22: ఆఫ్రికాలోని కేప్‌టౌన్, పోర్టుఎలిజబెత్ పట్టణాలపై నిన్న పోలీసులు, సైన్యం దాడిచేసి సుమారు 800మందిని నిర్బంధించడంజరిగింది. పోలీసులు వందలాది గ్యాలన్ల అక్రమసారాను నాశనం చేశారు.

అమెరికా రాకెట్ ప్రయోగం

కేప్‌కానవరల్, ఏప్రిల్ 22: అమెరికా విమానదళం నిన్న విశ్వాంతర మిసిల్ నొకదానిని జయప్రదంగా ప్రయోగించినది. 98అడుగుల పొడవుగల యీరాకెట్ అట్లాంటిక్ ప్రాంతంలోని ఆసెన్షన్ దీవికి వెళ్ళడానికి ఉద్దేశించబడింది.

దలైలామాను చౌఎన్‌లై కలుసుకోవాలని సూచన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22: పాతకాంగ్రెసు నాయకుడు శ్రీ ఎం. సి. దావర్ చైనాప్రధాని చౌఎన్‌లైకు ఒకలేఖ వ్రాస్తూ దలైలామాను చౌఎన్‌లై కలుసుకోవాలని సూచించారు. అలాజరిగి వారిద్దరి మధ్యగల విభేదాలు సమసిపోతే భారత-చైనా వివాదంలో చాల అంశాలు వాటంతటవి తొలగిపోగలవన్నారు.

చైనా భాషాభ్యాసానికి ఐదుగురు భారతీయులు

చైనాలో చైనాభాషను చదవడానికి భారతప్రభుత్వం ఎన్నికచేసిన ఐదుగురు విద్యార్థులలో ఒకరికి చైనా రాయబారి కార్యాలయం వీసాను యివ్వలేదని విద్యామంత్రి డా॥ శ్రీమాలి నేడు లోకసభలో ఒకప్రశ్నకు జవాబిస్తూ అన్నారు.

తాజా ఆహార పదార్థాలు సంతానోత్పత్తిని అధికం చేస్తాయా?

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22

తాజా కూరగాయలు, తాజా మాంసం, తాజా తిండిగింజల్ని స్వీకరించడమువలన సంతానశక్తి పెరుగుతుందా అని నిన్న లోకసభలో శ్రీ కలికాసింగ్ ప్రశ్నించారు.

ఆరోగ్యమంత్రి శ్రీ డి. పి. కర్మాకర్ జవాబిస్తూ పోషణ- సంతానోత్పత్తికిగల సంబంధమేమిటో ఇంకా స్పష్టంగా తేలలేదన్నారు.

మే 1 న కార్మికులకు సెలవు

హైద్రాబాద్, ఏప్రిల్ 22

కేంద్ర ప్రభుత్వము, యీ రాష్ట్ర ప్రభుత్వముల నిర్వహణ క్రింద వున్న పారిశ్రామిక సంస్థలలోని కార్మికులు తగినంత మంది సమయానికి కోరినట్లయితే మే దినోత్సవాలలో పాల్గొనటానికి వీలుగా మే 1వ తేదీ సెలవుగా ప్రకటించుమని ఆ సంస్థల పరిధానాధికారులకు ఆదేశాలు ఇవ్వబడుతోంది. అయితే ఓ షరతువుంది. ఈ సెలవుకు బదులుగా కార్మికులు మరో ఇతర రోజున పనిచేయటానికి అంగీకరించాలి. ఈ విధానాన్నే ప్రైవేటు పారిశ్రామిక సంస్థలు కూడ అనుసరించవలసిందిగా కోరబడ్డాయి.

దీన్ననుసరించి మన రాష్ట్ర ప్రభుత్వం తన అధీనంలో వున్న సంస్థల పరిధానాధికారులకు కార్మికులకు ఇందుకు బదులుగా ఇంకో రోజు పని చేయటానికి అంగీకరిస్తే మే 1 వ తేదీ సెలవు ప్రకటించవలసిందిగా ఆదేశాలు ఇస్తూ వుంది. ప్రైవేటు సంస్థలుకూడా ఆరకంగాచేస్తాయనిఆశించబడుతూంది.

దుకాణదారుల జరిమానా

హైదరాబాదు దుకాణాలు, వ్యాపార సంస్థల చట్టంలోని 7-(1)-సెక్షను (మూసివేయవలసిన వేళలతరువాత కూడ తెరచి వుంచినందుకు)-ను వుల్లంఘించినందుకు హైదరాబాదు నగర మాజిస్ట్రేటు దిగువ దుకాణదారులకు రు. 15 చొప్పున జరిమానా విధించారు.

1. గిరి. ఇండియన్ జనరల్ స్టోర్స్ నాంపల్లి, 2. యం. లక్ష్మీనారాయణ, జెనరల్ స్టోర్సు నాంపల్లి, 3. వి. లక్ష్మి నర్సయ్య, ప్రభు జెనరల్ స్టోర్సు నాంపల్లి, 4. రాజ్ డ్రెసెస్, నాంపల్లి 5. విజోర్ డ్రెసెస్, నాంపల్లి, 6. ఫాన్సీ డ్రెసెస్, నాంపల్లి, 7. పెంటయ్య అండ్ సన్స్, నాంపల్లి, 8. బాల్‌చంద్ ప్రేమ్ స్టోర్సు, నాంపల్లి, 9. అప్జల్ ట్రంక్స్, సిద్దియంబజార్, 10. ఫకీర్‌చంద్ ట్రంక్ వర్క్సు, సిద్దియంబజార్. ఈ చట్టాన్ని ఉల్లంఘించారన్న నేరముపై దిగువ దుకాణదారులకు కూడ జరిమానా రు. 10 చొప్పునవిధించారు.

1. శ్రీరామ కిషన్, 15-2-162' మహరాజ్ గంజ్, 2. శ్రీ మహాలాక్ష్మి వర్సాల్, 15-2-216, మహరాజ్‌గంజ్ 3. శ్రీ గ్యానిలాల్, సాగర్ దాల్ మిల్లు, 15-2-329 ముక్తయార్ గంజ్ 4. శ్రీ బాలయ్య, లోకమాన్య హౌరశాల, గౌలిగూడరోడ్డు, 5. శ్రీ ప్రేమరాజ్, రాజ్‌స్టుడియో, గౌలిగూడ, 6. శ్రీ శివరామదాసు, 15-2-162, మహరాజ్‌గంజ్, 7. శ్రీ గ్యానిలాల్ అగర్వాల, 15-9-13, ముక్తియార్ గంజ్.

వినిమయ ధరల సూచీ సంఖ్యలు

కార్మికవర్గానికి వర్తించువినిమయ ధరల సూచీ సంఖ్యలు (ప్రాతిపదిక - 1943 ఆగస్టునుంచి 1944 జూలైవరకు -100-) 1960 మార్చినెలలో ఫిబ్రవరి నెలలో కంటె హైద్రాబాదు కేంద్రములో ఒక పాయింటు పెరుగుదలతో 201 పాయింట్లనూ, వరంగల్ కేంద్రములో 7 పాయింట్లు తగ్గుదలతో 227 పాయింట్లను సూచించినవి. నిజామాబాదు కేంద్రంలోమాత్రం ఫిబ్రవరిలో వలెనే మార్చిలోకూడా 244 పాయింట్లనే సూచించినవి.

రాష్ట్రపతి భవనంలో బిరుదు ప్రదానోత్సవ విశేషాలు

హైద్రాబాద్, ఏప్రిల్ 22

సంస్కృత, పర్షియన్ పండితులకు "పద్మవిభూషణ్", "పద్మశ్రీ" "గౌరవ యోగ్యతా పత్రాల" ప్రదానోత్సవ సందర్భంలో న్యూఢిల్లీలోని రాష్ట్రపతి భవనంలో యీ నెల 25 వ తేదీన ఏర్పాటు చేసిన ప్రత్యేకోత్సవ విశేషాలనువివరించే వార్తాస్రవణికను ఆకాశవాణి హైద్రాబాదు కేంద్రం రిలే చేస్తుంది. ఆప్రసారాన్ని ఆరోజు రాత్రి 9-30 గంటలకు వినవచ్చును



ఆల్విటోన్ లెబరేటరీస్
8 ట్రంక్‌రోడ్, మద్రాస్-16

ఆంధ్ర ప్రదేశ్ డిస్ట్రిబ్యూటర్లు:
మెసర్సు: స్వతంత్ర ఏజెన్సీస్,
గాంధీనగర్, విజయవాడ-2

అద్భుతమైన 5 వ సంయుక్త వారము.
సింధూ ఫిలిమ్స్ వారి

కవికాళిదాస్

(5 టెక్నికలర్ నృత్యములతో) (హిందీ)

తా॥ భారత్‌భూషణ్, నిరూపరాయ్, అనితాగుహ, చటర్జీ, సప్రూ.

కమల్ హైద్రాబాదు. శ్రీ శాయ్‌టాకీస్ బొల్లారం.

ఆటలు: 3-15, 6-15, 9-30 గం॥

(Nima) శ్రీ బాలాజీ పిక్చర్స్ విడుదల.

28 వ సంయుక్త వారము
శ్రీ ప్రొడక్షన్స్ వారి

శాంతినివాసం

(తెలుగు)

తా॥ నాగేశ్వరరావు, రాజసులోచన, రేలంగి, రమణారెడ్డి, నాగయ్య.

రీగల్ ప్రేమ్ సుందర్ పూర్ణా

హైద్రాబాదు. నల్గొండ. ఖమ్మం. విశాఖపట్నం

ఆటలు: 2-00, 6-00 మరియు 9-30. (Nima)

11 వ సంయుక్త వారము

నవకేతన్స్: కాలాబజార్

తా॥ దేవానంద్, వహీదారెహమాన్, నందా, విజయానంద్,

లిబర్టీ హైద్రాబాదు.

ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥

సాదియా - ఔరంగాబాదు.

(Nima) శ్రీ బాలాజీ పిక్చర్స్ విడుదల.

నేటి రాత్రి నేటి రాత్రి

పరిస్థితుల ననుసరించి నేరారోపకురాలైన ఒక అనాథ బాలిక ఆత్మగాథ
భంగ్రా నృత్యము మరియు కడుపుబ్బనవ్వించు హాస్యములతోమిమ్ముల ఆకర్షించును.

గోయల్ సినీ కార్పొరేషన్ వారి:

నయారాహా(

తా॥ అశోక్‌కుమార్. గీతాబాలి, నాజిర్ హుసేన్, అనూప్‌కుమార్, సుఖాతో తె, లేట్ రాధాకిషన్.

దర్శకత్వం: బ్రిజ్ సాధనా. సంగీతం: రవి.

రాయల్ హైద్రాబాదు — మినర్వా సికింద్రాబాద్.

నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥

(Trupix) —శ్రీ సినీకార్పొరేషన్ రిలీజ్.

ది ప్రాగాటూల్స్ కార్పొరేషన్ లిమిటెడ్

టెండరు నోటీసు

(1) సికింద్రాబాద్, కవాడిగూడలోగల ప్రాగాటూల్స్ కార్పొరేషన్ ఆవరణలోనికి తూర్పు సరిహద్దునుండి స్టోర్సు ఆఫీసువరకు నేలను లెవిలింగ్ చేయుటకొరకు, పి. డబ్ల్యు.డి. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వములలోను మరియు రైల్వే శాఖలోను రిజిస్టర్డు కాబడిన కంట్రాక్టర్లనుండి సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. సీల్డు టెండరుపై ఫర్ "టెండరర్ లెవిలింగ్ హైగ్రౌండ్" అని పేర్కొని అట్టి వాటిని జనరల్ మేనేజరు, ప్రాగాటూల్స్ కార్పొరేషన్ లిమిటెడ్, కవాడిగూడ, సికింద్రాబాదుకు 4-5-1960 మధ్యాహ్నం 2 గం॥లలోపు టెండర్ బాక్సులో వేయవలెను. టెండర్లు అదేరోజు సా॥ 3 గం॥ లకు టెండరు దారుల సమక్షమున తెరువబడును.

(2) కోరబడిన డిపాజిట్టు పైకము రు. 395/- లు కంపెనీ క్యాషియరువద్ద డిపాజిట్ చేయవలెను. అట్టి రసీదు ఇన్‌కంటాక్స్ క్లియరన్స్ సర్టిఫికెట్‌తో సహా టెండరు వెంట జతపరచవలెను. లేనియెడల టెండర్లు నిరాకరించబడును. అగ్రిమెంటుమీద సంతకం చేసినప్పటినుండి 2న్నర నెలలలోగా పని పూర్తిచేయవలెను.

(3) ప్లాన్సు, టెండర్ ఫారమ్సు షెడ్యూల్డులు సెట్‌కు రు. 3-00లు చెల్లించి, కంపెనీ సివిల్ ఇంజనీర్, కవాడిగూడ వద్ద నుండి పొందవచ్చును టెండర్లను మామూలు కాగితములపై వ్రాసిపంపే వాటిని అంగీకరింపబడవు. ఏ కారణము తెల్పకయే టెండర్లనుగాని లేక అన్నిటినిగాని జనరల్ మేనేజరు నిరాకరించుటకు హక్కు కలిగియున్నారు.

జనరల్ మేనేజరు,
ది ప్రాగాటూల్స్ కార్పొరేషన్ లిమిటెడ్.

8 వ సంయుక్త వారము

అశోక్ మనోహర్
హైద్రాబాద్. సికింద్రాబాద్.
ఆటలు: 2-00, 6-00, 10-00

లక్ష్మి - వరంగల్.

—పూర్ణా రిలీజ్.
(Nima)

అనంతపూరులో
రేడియో సంగీత సభ

హైద్రాబాద్, ఏప్రిల్ 22

ఆకాశవాణి హైద్రాబాదు కేంద్రం వారు అనంతపూరులోని ఆర్టు కళాశాలలో గల నాటక మందిరములో ఏప్రిల్ 27 వ తేదీ రాత్రి 7 గంటల నుంచి 9 గంటలవరకూ శ్రీ వోలేటి వెంకటేశ్వర్లు గాత్ర సంగీత కచ్చేరిని ఏర్పాటు చేశారు. పక్కవాద్యాలు శ్రీ యం యస్. గోపాలకృష్ణన్ (వయొలిన్) శ్రీ పాలఘాట్ రఘు (మృదంగం).

న్యూయార్కు పత్తి

న్యూయార్కు, ఏప్రిల్ 22

ప్రారంభము	82 - 75
ముగింపు	82 - 79

4 సంయుక్త వారము

డీలక్స్ ఫిల్మ్స్

'అప్నాహోఫ్ జగన్నాథ్'
(హిందీ)

తా: కిశోర్‌కుమార్, సయీద్ ఖాన్, నజీర్‌హుస్సేన్, సబితాచటర్జీ, రషీద్ ఖాన్, లీలాచిట్నీస్.

జమ్‌ఖుద్ మహల్
హైద్రాబాద్.

అజంతా
సికింద్రాబాదు.

ఆటలు: 3-00, 6-15, 9-30.

—నవయుగ విడుదల.
(Trupix)

సినిమా నటులు

మీరు సినిమా నటులుగా తయారై నెలకు వేల రూపాయలు సంపాదించదలచేయెడల నేడే వ్రాయండి: ఉత్తర ప్రత్యుత్తరములు ఇంగ్లీషు లేక హిందీలో చేయండి.

Bombay Film Service
[G.P.H.] Phagwara [N.R]

3 వ మహత్తర వారము

స్టార్ ల్యాండ్ ప్రొడక్షన్స్ * డాకా *

తా॥ అశోక్‌కుమార్, నిరూప్ రాయ్, ప్రాణ్, స్మృతివిశ్వాస్, భద్రిప్రసాద్.

ప్యాలెస్ - హైద్రాబాదు.
ఆటలు: 3-30, 6-30 మరియు 9-30.

(Trupix) —మ్యూజికల్ ఫిల్మ్స్ విడుదల.

నేటి రాత్రి నేటి రాత్రి

పద్మినీ పిక్చర్స్ వారి

వీరపాండ్య కట్టబ్రహ్మన
(గేవాకలర్‌లో) (తెలుగు)

తా॥ జెమినీ గణేశన్, ఎస్. వరలక్ష్మి, రాగిణి

చిత్రా - సికింద్రాబాదు

ఆటలు: 2-30, 6-00 మరియు 9-30 గం॥

(Trupix) శ్రీ సినీ కార్పొరేషన్ విడుదల.

Edited Printed and Publised by N. Narothma Reddy M. A. for the Golkonda Publications Ltd at the Golkonda PrintingPress Hyderabad[A.P]

నల్లగొండ జిల్లా అభివృద్ధి

నల్లగొండ, ఏప్రిల్ 22

రాష్ట్రప్రభుత్వం 1960-61 సంవత్సరానికి 69 ఆయిల్ ఇంజన్లుకొనడానికై నల్లగొండజిల్లాకు రు 1లక్ష 36 వేలను కేటాయించినది. బావుల త్రవ్వకానికి మరో 52 వేలు ఏర్పాటుచేయబడినవి.

ప్రచారానికి తగుగ్రాంట్లు

నల్లగొండ జిల్లా పరిషత్తు ఆర్థిక స్థాయీసంఘం కలక్టర్ శ్రీ శ్రావణ కుమార్ అధ్యక్షతన సమావేశమై ప్రాజక్టు మోడల్స్, చార్టులు మున్నగు పబ్లిసిటీవస్తువుల కొనుగోలుకు జిల్లా సమాచార కేంద్రానికి రు. 1000 మంజూరి చేసింది. జిల్లా కేంద్రంలో ఆయాసమితికి సంబంధించిన పబ్లిసిటీ వస్తువులకై రు.100 చొప్పున మంజూరు చేయాలని ప్రతిపంచాయితీ సమితి కోరబడింది.

హుజూర్ నగర్, దేవరకొండ, రామన్నపేట, ఆలేరు, నూతనకల్ లలోని సెకండరీ పాఠశాలలలో లేబరేటరీల నిర్మాణానికి స్థాయీ సంఘం రు. 150 వేలను మంజూరుచేసింది

నల్లగొండ జిల్లాకులో ప్రచారం

హైద్రాబాద్, 22

నల్లగొండ జిల్లాకులో ఏప్రిల్ 27 నుండి మే 3 వరకూ జిల్లా పబ్లిసిటీ యూనిటువారు పబ్లిసిటీ ఉద్యమాన్ని నిర్వహిస్తారు. సమాజాభివృద్ధి కార్యక్రమంలో ప్రజా సహకారానికి విజ్ఞప్తి చేయబడింది. ఈ వారోత్సవ సందర్భంగా శ్రమదానంకూడ జరుగుతుంది. ఈసందర్భంలో ఫిల్ము ప్రదర్శనలు, పబ్లిసిటీ సమావేశాలు, ప్రణాళికా సాహిత్యం పంపిణీ, పోస్టర్ల ఏర్పాటు కూడ జరుగును.

భారతీయవిద్యాభవన్ సంస్కృత పరీక్ష ఫలితాలు

హైద్రాబాద్, ఏప్రిల్ 22

భారతీయ విద్యాభవన్ వారు నగరంలోని సంస్కృత పరీక్షా ప్రబంధ సమితిద్వారా గత ఫిబ్రవరిలో జరిపిన సరళ సంస్కృత పరీక్షలందు 97.2 శాతం ఉత్తీర్ణత సాధించబడింది. ప్రవేశ పరీక్షలో సర్వప్రథమంగా ఉత్తీర్ణురాలైన కుమారి జమీలా (చాదర్ ఘాట్ బాలికోన్నత పాఠశాల) హైద్రాబాద్ కేంద్రపు బహుమతిని అర్జించుకొంది.

ఫలితాల వివరాలు ఇవి:

ప్రవేశ పరీక్ష: ప్రథమ మెరిట్ వారిగా - కుమారి జమీలా, కుమారి విజయలక్ష్మి, కుమారి హాబీబున్నీసా; ద్వితీయ- 4185, 67, 69, 90, 92; తృతీయ- 4183, 84, 88, 91.

ప్రారంభ పరీక్ష: డిస్టింక్షన్ - ఐ. ఎన్. కె. ప్రసాద్ (ప్రాచ్యభాషాపాఠశాల); ప్రథమ మెరిట్ వారిగా - కుమారి ఇక్బాల్ బానో, ఎల్. పురుషోత్తమగౌడ్, కె. శారద; ప్రథమ- 9010, 11, 13, 15, 19, 20; ద్వితీయ- 9012, 14, 16, 18.

4193 & 9024 నుండి 9030 నంబర్ల ఫలితాలు పరిశీలనలో ఉన్నాయి.

వాణిజ్యసమాచారము

మెసర్స్ కల్యాణసూర్యనారాయణ మర్చంట్ అండ్ కమీషన్ ఏజంట్
ఉస్మాన్‌గంజ్-హైద్రాబాదు
ఫోన్ నెం. 4412

హైద్రాబాద్, ఏప్రిల్ 22
(పల్లా ఒక్కంటికి 120 శేర్లు)

దొడ్డు బియ్యం	59-0-0 60-12-0
నెంబర్ 1	61-8-0 64-0-0
సాంబ పా॥	
కొత్తసాంబర్లు	66-0-0 68-8-0
నూకలు	36-0-0 47-0-0
వరంగల్ సాం. పా॥	87-0-0 88-0-0
కందులుపెద్దవి కొ॥	52-0-0 55-0-0
కందులు చిన్నవి కొ॥	47-0-0 50-8-0
మినుములు	52-0-0 54-0-0
నెనగలు	42-0-0 43-8-0
తెల్లం	52-0-0 54-0-0
పెసళ్ళు కొ॥	49-0-0 55-0-0
తెల్ల జొన్నలు	47-0-0 49-4-0
పచ్చ జొన్నలు	39-0-0 43-0-0
మిరపకాయలు	190-0-0 275-0-0
వనువు	98-0-0 103-0-0
ఉల్లిగడ్డ కొ॥	8-0-0 13-0-0
చింతపండు కొ॥	75-0-0 100-0-0
నల్లవులువలు	36-0-0 37-4-0
తెల్లనువ్వులు	105-0-0 130-0-0
సజ్జలు	42-0-0 44-0-0
పెద్ద కందిపప్పు	77-0-0 79-8-0
చిన్న కందిపప్పు	65-0-0 67-8-0
సెనగపప్పు	52-0-0 52-8-0
పెసరపప్పు	68-0-0 72-0-0
మినుప పప్పు	70-0-0 72-0-0
ఆముదాలు	70-0-0 71--0
అంకపిండి	49-0-0 50-0-0
ఇలాతికాయ చి॥	73-0-0 74-0-0
యెర్రనువ్వులు	97-0-0 104-0-0
యెర్రబొబ్బర్లు	50-0-0 53-4-0
(12 శేర్ల బుగుము)	
అల్లం	8-0-0 10-4-0
యెల్లిగడ్డ	5-8-0 7-8-0
పల్కునూనె	19-10-0 19-0-0
అలుగడ్డ	4-2-0 4-5-0

ఈప్రకారం ఈ రోజు అయినధరలు వ్రాయించినాము గిట్టిన సరకులు పంపవచ్చును, తెప్పించుకో వచ్చును.

3వ ప్రణాళికా కాలంలో మరికొన్ని కుష్ఠువ్యాధి చికిత్సా కేంద్రాలు

స్థాపనకై సలహాసంఘం సిఫార్సులు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22

తృతీయ ప్రణాళికా కాలంలో కుష్ఠువ్యాధిని అదుపులోకి తేవడానికి దేశంలో మరికొన్ని యూనిట్లను నెలకొల్పాలనీ, ప్రస్తుతంవున్న ఆరోగ్య శాఖ యూనిట్ల కృషిలో కుష్ఠువ్యాధి నివారణ కృషి అంతర్భాగం కావాలనీ, కుష్ఠువ్యాధి సలహాసంఘం సిఫార్సు చేసింది. కేంద్ర ఆరోగ్య మంత్రి శ్రీ డి. పి. కర్మార్కర్ అధ్యక్షతక్రింద యీ సంఘం రెండు రోజుల సమావేశం సమాప్తమైనది.

తృతీయ ప్రణాళికా కాలంలో కుష్ఠువ్యాధి కంట్రోలు పథకానికి రు. 7 కోట్లు కేటాయించగలరు. ఆ మొత్తాన్ని ఏవిధంగా వినియోగించాలో యీ సంఘం వివరించింది. కుష్ఠువ్యాధి నిరోధకకృషి ప్రస్తుతం గల వైద్య, ఆరోగ్య శాఖలకృషిలో భాగంగా ఉండాలనీ, యీపనిని నిర్వహించడానికి స్వచ్ఛంద సంస్థలను ప్రోత్సహించాలనీ ఆ సంఘం సూచించింది తృతీయ ప్రణాళికాకాలంలో వైద్యసిబ్బంది శిక్షణకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలనీ, పునరావాస కార్యక్రమాలలో ఆరోగ్య విద్యకు ప్రాధాన్యం ఇవ్వాలనీకూడా సూచించారు. కుష్ఠువ్యాధి నివారణ కృషిని దేశవ్యాప్తంగా అమలు జరపడానికి రు 7 కోట్లు శాశ్వాలిక కేటాయింపు చాలదన్నారు.

కుష్ఠురోగుల పునరావాస సౌకర్యాల కల్పన ఉపసంఘం సమర్పించిన నివేదికను యీసంఘంఆమోదించింది వైద్యులకూ, వైద్య సిబ్బందికీ, రోగులకూ వుపకరించే కరపత్రాలు, చిన్న ఫిల్ములు ఇతరసరంజామాను తయారు చేయాలని ఆ పథకంలో తలపెట్టబడింది. కుష్ఠువ్యాధి చికిత్సా కేంద్రాలలోని వైద్య అధికారుల కార్యక్రమ సూచిని పరిశీలించి ప్రజాభిప్రాయ సేకరణకు దానిని అందరికీ పంపాలని సూచించింది.

శిక్షణ పొందే వైద్య ఉద్యోగులకు సముచితమైన స్టయిపెండు ఇవ్వాలనీ యీ సంఘం సిఫార్సు చేసింది. 1959 డిసెంబరు ఆఖరు నాటికి 101 కుష్ఠువ్యాధి చికిత్సా కేంద్రాలు పనిచేస్తున్నాయనీ, ఆ కేంద్రాలు మొత్తం 77 లక్షలమందిపై పరీక్షలు జరిపి 86,000 కేసులను చికిత్సల నిమిత్తం రిజిస్టరు చేసుకున్నాయనీ యీ సంఘం తెలియజేసింది. ఆ కేంద్రాల నిర్వహణలోగల సాధక బాధకాలను రాష్ట్ర ప్రభుత్వాల పరిశీలకులూ, ఉద్యోగులూ వివరించారు. ఈ సంఘం వాటిని పరిశీలించి తగు సూచనలు చేసింది.

కేంద్ర ఆరోగ్యమంత్రి శ్రీ డి. పి. కర్మార్కర్ మాట్లాడుతూ, యీ సమస్య అతి క్లిష్టమైనదనీ, ధనాభావం దీని పరిష్కారానికి అడ్డువస్తున్నదనీ, వున్నధనాన్ని పూర్తిగా సద్వినియోగ పరచాలనీ అన్నారు. కుష్ఠువ్యాధిని అదుపులో పెట్టడానికి జరుగుతున్న కృషినీ, స్వచ్ఛంద సంస్థలకృషినీ ఆయన ప్రశంసించారు. ప్రజల సహకారం లేనిదే యీ సమస్యను పరిష్కరించజాలమనీ, తృతీయ ప్రణాళికా కాలంలో యీ సమస్యను మరింత శక్తిమంతంగా ఎదుర్కొనడానికి కృషి జరుగగలదని ఆశిస్తున్నామనీ అన్నారు.

గీత పారిశ్రామికుల సంఘం స్థాపన

హైద్రాబాద్, ఏప్రిల్ 22

హైద్రాబాద్‌నగర దక్షిణ భాగపు గీత పారిశ్రామికుల సమావేశం 20వ తేదీన శ్రీ డి. లక్ష్మణరాజు వైద్య అధ్యక్షతన మహాకాళి దేవాలయం (లాల్‌దర్వాజా)లో జరిగినది. ఈ క్రింది నూతన కార్యవర్గము ఎన్నుకోబడినది:

లీగల్ అడ్వయిజర్: శ్రీ డి. లక్ష్మణరాజు వైద్య, అధ్యక్షులు శ్రీ యుతులు పుంజాల సందయ్యగౌడ్, ఉపాధ్యక్షులు ఎం. నర్సింహ్మదాస్, బి. ముత్తమయ్యగౌడ్, ప్రధాన కార్యదర్శి దూడల పాపయ్యగౌడ్, కార్యదర్శి సుర్విని విద్యాసాగర్ గౌడ్, నిర్మల యాదయ్యగౌలు, కోశాధ్యక్షుడు జి. శర్వలింగంగౌడ్ మరో 11 మంది కార్యవర్గ సభ్యులు ఎన్నుకోబడినారు.

ఫిబ్రవరి హిందీ పరీక్షా ఫలితాలు

హైద్రాబాద్, ఏప్రిల్ 22

దక్షిణ భారత హిందీ ప్రచారసభ (ఆంధ్ర) కార్యదర్శి శ్రీ చిట్టూరి లక్ష్మీనారాయణశర్మ ఇలా తెలియజేయుచున్నారు:

"ఏప్రిల్ 25 న మధ్యమ, రాష్ట్రభాష, 26న రాష్ట్రభాషా విశారద పూర్వార్థ, ఉత్తరార్థ, 27 న ప్రాథమిక, రాష్ట్ర భాషా ప్రవీణ, 28 న ప్రవేశిక పరీక్షల ఫలితాలు ప్రకటించబడును."

రాష్ట్ర చేనేత సంఘానికి రు. 1 కోటి మంజూరి

శ్రీ జోసఫ్ రెడ్డి వివరణ

హైద్రాబాద్, ఏప్రిల్ 22

రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియాచే చేనేత సహకార సంఘాలకు లభించే ఆర్థిక సహాయ ప్రాతిపదికలను పునర్వ్యవస్థీకరించుటకు అఖిల భారతీయ చేనేత సంఘంఅంగీకరించినది. రాష్ట్రములోని చేనేత పరిశ్రమ శ్రేయస్సు దృష్ట్యా ఈ మార్పు చేయవలసినదిగా ఆంధ్రప్రభుత్వం ప్రోద్బల పరచినది.

నూతన ప్రాతిపదికల ఆధారంగా రాష్ట్రంలోని మొత్తం మగ్గాలకు 50 శాతం మేరకు వెయిటేజ్ ఇవ్వబడుతుంది. అందులో 40 శాతం సహకార రంగంలో పనిచేస్తున్న మొత్తం మగ్గాలకు, ఉత్పత్తి ఆధారంగా 10 శాతం యివ్వబడుతుంది.

చేనేత పరిశ్రమ డైరెక్టర్ శ్రీ సి. జోసఫ్‌రెడ్డి పత్రికా ప్రతినిధులకు నిన్న ఇచట నూతన ప్రాతిపదిక అంశాలను తెలుపుతూ 1960-61సంవత్సరంలో రాష్ట్రంలోని చేనేత పరిశ్రమకు ఒక కోటి రూపాయలు లభింపగలవన్నారు. యావత్ భారతంలో మగ్గాలుకలిగి యుండుటలో మద్రాసు తర్వాత ఆంధ్రదే రెండవ స్థానమన్నారు.

1959-60 లో రిజర్వు బ్యాంక్ చే మంజూరు చేయబడిన రు 1.70కోట్లలో ఆంధ్రప్రదేశ్‌కు రు 62 లక్షల మేరకు సహాయం లభించిందని తెలిపారు. కడపవంటి ప్రాంతాలలో సెంట్రల్ బ్యాంకులు అప్పుల వ్యవహారాలలో తగు విధంగా పనిచేయజాలక పోవుట చేత ఎక్కువ సహాయాన్ని రిజర్వు బ్యాంకు ఇవ్వలేక పోయిందన్నారు. అటువంటి ప్రాంతాలలో చేనేత సహకార సంఘాలకు వేరే విధంగా అప్పులు లభించేట్టు తగు ఏర్పాట్లు చేయుటకు కేంద్ర చేనేత సంఘం పరిశీలిస్తున్నదని శ్రీ రెడ్డి తెలిపారు

1960-61 సంవత్సరానికి రు. 86 లక్షలు విలువచేసే పథకాలను ఆంధ్ర ప్రభుత్వం సూచించినది. ఇందులో సుండి నేత పారిశ్రామికుల గృహ నిర్మాణానికిగాను రు: 45 లక్షలు కేటాయించబడినవి. కొత్త పథకాల్లో సహకార స్పిన్నింగ్ మిల్స్‌లో రాష్ట్రం పాల్గొనుట, ఆంధ్ర, తెలంగాణాలోని చేనేత అపెక్స్ సంఘాలకు సహాయాన్ని చేకూర్చుట చేరియున్నవి.

మరణశిక్ష 10 ఏండ్ల ఖైదుకు తగ్గింపు

ఒక హత్య కేసులో

హైద్రాబాద్, ఏప్రిల్ 22

విశాఖ పట్టణం సెషన్స్‌జడ్జి ఒక హత్యానేరంలో గజపతి నగరమునకు చెందిన సారగడమ్ జగన్నాథానికి మరణ దండనను విధించగా ఈ కేసు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు డివిజన్ బెంచి విచారణకు వచ్చినది. న్యాయమూర్తులు జగన్ మోహన రెడ్డి, కుమారయ్యగారలు నిందితుడు హత్యచేయాలనే ఉద్దేశంతో గాయపరచలేదని ఆగంతికంగా మరణం సంభవించినందున మరణ శిక్షకు బదులు పది సంవత్సరాల జైలును విధించడం చాలునని తీర్పుఇచ్చారు.

లాంగా పట్టణంపై దాడి

కేప్‌టౌన్, ఏప్రిల్ 22

కేప్‌టౌను సమీపం లోని ఆఫ్రికనులు నివసించే లాంగా పట్టణంపై వెయ్యిమంది పోలీసులు, సైనికులు దాడిచేశారు

దొంగ ప్యాసుపోర్టులు

50 మందిపై నేరారోపణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22

దొంగ ప్యాసుపోర్టుల తాలూకు కేసులలో సంబంధమున్నదన్న ఆరోపణపై ప్రత్యేక పోలీసుశాఖవారు 50 మంది పైన స్థానిక న్యాయస్థానములోకేసు దాఖలుచేశారు. కుట్ర, దొంగ సంతకాలు, మోసం మొదలైనవి చేసినట్లు వారిమీద చేసిన ఆరోపణలలో పేర్కొనబడింది.

దొంగప్యాసుపోర్టుల విషయమై దర్యాప్తుచేయడానికి ప్రత్యేక పోలీసు విభాగం ప్రత్యేక సిబ్బందిని నెలకొల్పినది. ఆసిబ్బంది జలంధర్, బొంబాయి కొచ్చిన్, మద్రాసు, తదితర నగరాలకువెళ్ళి దర్యాప్తు చేశారు.

కేంద్ర కార్యదర్శిక శిక్షణ పాఠశాల

నేపాల్, ఆఫ్ఘనిస్థాన్‌లనుంచి 9 మంది ఉద్యోగుల ఆగమనం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22

కేంద్రకార్యదర్శిక శిక్షణపాఠశాలలో శిక్షణ పొందడానికి నేపాలు, ఆఫ్ఘనిస్తానులు క్రిందటేడు 9 మంది ప్రభుత్వోద్యోగులను పంపాయి. భారత ప్రభుత్వం దేశీయాంగ మంత్రిత్వశాఖ ఆపాఠశాలను 12 ఏళ్లక్రిందట నెలకొల్పింది. ప్రభుత్వ వ్యవహారాలనిర్వహణలోనూ, రోజువారీ పనిలోనూ ప్రభుత్వోద్యోగులకు ఆపాఠశాలలో శిక్షణ యివ్వబడుతుంది. లోగడనుంచీ ఉద్యోగంలోవున్న కొన్ని తరగతుల ప్రభుత్వ ఉద్యోగులకు ఆపాఠశాలలో పునశ్చరణ తరగతులు నిర్వహించబడుతున్నాయి.

ఆపాఠశాలలో శిక్షణపొందున్నవారి దేశంలోని వివిధ పారిశ్రామిక కేంద్రాలకూ, ఇరిగేషను ప్రాజెక్టులకూ, కొత్తగా నిర్మించినపట్టణాలకూ, తీసుకువెళ్ళి చూపిస్తారు. ప్రభుత్వోద్యోగులకు దేశపురోభివృద్ధి కృషిని స్వయంగాచూచే అవకాశం కల్పించడం యిందులోని లక్ష్యం.

1959 డిసెంబరు ఆఖరువరకూ 183 మంది అసిస్టెంటు సూపరింటెండెంటులకూ, 1180 మంది అసిస్టెంట్లకూ, 295 మంది దిగువశ్రేణి గుమస్తాలకూ 4,165 మంది టైపిస్టులకూ ఆపాఠశాలలో శిక్షణ యివ్వబడింది

ప్రివెంటివ్ డిటెన్షన్‌లో ఉన్నవారు

న్యూఢిల్లీ ఏప్రిల్ 22

1959 జనవరి నుండి 1960 ఫిబ్రవరి 16వ తేదీ వరకు ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టంక్రింద నిర్బంధంలో ఉంచబడినవారిసంఖ్య 227 లోక్ సభలో హోంమంత్రి పండిత్ తనివరాలు తెలిపారు. 1958 డిసెంబర్ ఆఖరు నాటికి నిర్బంధంలో ఉన్న 72 మంది పైసంఖ్యలో చేరిలేరు.

ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టంక్రింద ఉత్తరప్రదేశ్‌లో 176 బొంబాయిలో 15 మణిపూర్‌లో 12 పంజాబ్‌లో 9 మధ్యప్రదేశ్‌లో 7 పశ్చిమబెంగాల్‌లో 4 అస్సాంలో 3 బిహార్‌లో ఒకరు ఉన్నారు.

సెంట్రల్ బ్యాంక్ ఉద్యోగుల సంఘం

అధ్యక్షుడుగా శ్రీ టి. కె. వెంకటరావు ఎన్నిక

హైద్రాబాద్, ఏప్రిల్ 22

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉద్యోగుల సంఘ (హైద్రాబాద్, పూనా గ్రూపు) అధ్యక్షుడుగా శ్రీ టి కె వెంకటరావు నిన్నటి ప్రతినిధుల సమావేశంలో ఎన్నుకోబడినారు.

ఉపాధ్యక్షుడుగా శ్రీ పి. మన్నా, ప్రధాన కార్యదర్శిగా శ్రీ ఎ. సుందరరావు, కోశాధిపతిగా శ్రీ ఎ. రామచందర్, సంయుక్త కార్యదర్శులుగా శ్రీ వై. డి. దేశ్‌పాండే (పూనా శాఖ), జి. శ్రీనివాసరావు (హైద్రాబాద్ శాఖ), పి. జి. షా (బొరంగాబాద్), కె. మల్లికార్జునరావు (కర్నూలు) ఎన్నుకోబడినారు.

ది హైద్రాబాద్ సెంట్రల్ సహకారసంఘ యూనియన్ లిమిటెడ్.,
గన్‌ఫౌండ్రి, హైద్రాబాద్.

ప్రకటన

సెంట్రల్ సహకారబ్యాంకుల ప్రెసిడెంట్లకు మరియు యితర సహకారసంస్థలకు ఇందుమూలముగా తెలుపునదేమనగా జూనియర్ సహకార ఉద్యోగస్తుల శిక్షణకొరకు తదుపరి సమావేశము కోఆపరేటివ్ ట్రైనింగ్ కాలేజి, గన్‌ఫౌండ్రి, హైద్రాబాద్ యందు 1960 సం॥ జులై 1 వ తేదీనుండి ప్రారంభమగును. శిక్షణకొరకు పంపు అభ్యర్థుల దరఖాస్తులు సహకారసంస్థలచే యీ క్రింద సంతకము చేసినవారికి 1960 సం॥ మే 31 వ తేదీనగాని లేక అంతకుముందుగాని అందునట్లు పంపవలెను. ఇందులో ప్రవేశ రుసుము క్రింద రు. 10/- లు కూడ పంపవలెను.

ట్రైనింగ్ కాలేజిలో ప్రవేశముకొరకు కావలసిన విద్యా యోగ్యత మెట్రిక్యులేషన్ కనిష్టమైనది. అయినప్పటికిని సహకార సంస్థలలో వరుసగా 3 సంవత్సరములు సేవచేసియున్న అభ్యర్థుల విషయములో యీ నియమము సడలింపబడును.

నియమిత దరఖాస్తు ఫారములు యీ క్రింద సంతకముచేసిన వారినుండి 0-15 న. పై. పంపిన పొందగలరు. పోస్టేజి అధికము.

హైద్రాబాద్
తే॥ 16-4-1960

సం॥ టి. యస్. పిళ్ళై,
కార్యదర్శి.

టెండరు నోటీసు

చిత్తూర్ నందలి గవర్నమెంటు డిస్టిక్టు పౌల్ట్రి ఫారములోని కోళ్ళ వగైరా పెంపుడు పక్షులకు 1960-61 కి అవసరమైన ఆహారము సప్లయిచేయుటకు టెండర్లు కోరబడుచున్నవి.

వెటర్నరి అసిస్టెంట్ సర్జన్ ఇన్‌చార్జి డిస్టిక్టు పౌల్ట్రిఫారం చిత్తూర్ కోళ్ళ వగైరా పెంపుడు పక్షుల ఆహారము సప్లయిచేయుటకు చిత్తూర్‌కు 14-5-60 తేది సా॥ 3 గంటలవరకు చేరునట్లు సీలువేసిన టెండర్లు కోరుచున్నారు.

టెండరు షరతులు కావలసిన, పరిమాణములు టెండరు ఫారములు కావలసినవారు ఒక సెట్టు ఫారములు ఖరీదుకి రూ॥ 5-10 న. పై. వంతున చెల్లించి వెటరినరి అసిస్టెంట్ సర్జన్ ఇన్‌చార్జి ఆఫ్ పౌల్ట్రిఫారమ్, చిత్తూరు నుండి ఆఫీస్ గంటలలో, ఆఫీస్ దినములలో పొందవచ్చును.

టెండరు ఫారములు మార్చబడవు. టెండర్లు తాము సప్లయిచేయు సరకుల విక్రయమునకు లైసెన్సు పొందినవారుగా నుండవలెను. లేదా రికగ్నైజ్ కంట్రాక్టర్లుగా వుండవలెను.

పౌల్ట్రి డెవలప్‌మెంట్ ఆఫీసర్,
ఆంధ్ర ప్రదేశ్.

టెండరు నోటీసు

హిందుపురంనందలి గవర్నమెంట్ డిస్ట్రిక్టు పౌల్ట్రి ఫారములోని కోళ్ళ వగైరా పెంపుడు పక్షులకు 1960-61 కి అవసరమైన ఆహారము సప్లయిచేయుటకు టెండర్లు కోరబడుచున్నవి.

వెటరినరి అసిస్టెంట్ సర్జన్ ఇన్‌చార్జి డిస్ట్రిక్టు పౌల్ట్రిఫారం, హిందుపురం కోళ్ళవగైరా పెంపుడుపక్షుల ఆహారమును సప్లయిచేయుటకు హిందుపురముకు 11-5-1960 తేది సా॥ 3 గంటలవరకు చేరునట్లు సీలువేసిన టెండర్లు కోరుచున్నారు.

టెండరు షరతులు కావలసిన పరిమాణములు, టెండరు ఫారములు కావలసినవారు ఒక సెట్టు ఫారముల ఖరీదుకి రూ॥ 5-10 న. పై. వంతున చెల్లించి వెటరినరి అసిస్టెంట్ సర్జన్ ఇన్‌చార్జి ఆఫ్ పౌల్ట్రిఫారమ్ హిందుపురం నుండి ఆఫీస్ దినములలో, ఆఫీస్ గంటలలో పొందవచ్చును.

టెండరు ఫారములు మార్చబడవు. టెండర్లు తాము సప్లయిచేయు సరకుల విక్రయమునకు లైసెన్సు పొందినవారుగా నుండవలెను. లేదా రికగ్నయిజ్ కంట్రాక్టర్లుగా వుండవలెను.

పౌల్ట్రి డెవలప్‌మెంట్ ఆఫీసర్,
ఆంధ్ర ప్రదేశ్.

6 వ సంయుక్త వారము

అత్యంత కరుణారసభరితమై ఆ బాలగోపాలాన్ని ఆనందింపజేసే అపూర్వ దంపతులఅమరగాథ.

మహాకవి కాళిదాసు (తెలుగు)

తా: నాగేశ్వరరావు, శ్రీరంజని, రాజసులోచన, ఎస్. వి. రంగారావు, రేలంగి, లింగమూర్తి.

దీపక్
హైద్రాబాదు.

ప్యారడైజ్
సికింద్రాబాదు.

ఆటలు: 2-00, 5-45, 9-30 గం॥

(Nima) —నవయుగ రిలీజ్.

మహత్తరమైన 9 వ వారం
నూతన రికార్డును సాధించిన...

అమర్‌టాకీస్ చిల్కలగూడ.

రౌతు పిక్చర్సు వారి:

నిత్యకళ్యాణం పచ్చతోరణం
(తెలుగు)

తా॥ కృష్ణకుమారి- చలం- రమణారెడ్డి- సూర్యకాంతం- సి. యస్. ఆర్- గుమ్మడి

మరియు తీరందాజ్ కరీంనగర్. నవాబ్ ఖమ్మంమెట్టు.

నేడు 3 ఆటలు: 2-30, 6-00, 9-30 గం॥

మీకు విశ్వాసం లేకపోతే ఇటు చూడకండి.

ఉదయశ్రీ

నేడే చూడండి.

జగత్ టాకీస్ - సైదాబాద్.

ఉద్రేక పూరిత మయిన డ్రామా. చూసి ఆనందించండి.

భాస్కర్ ప్రొడక్షన్స్

* మనోరమ *
(తెలుగు)

తా॥ కృష్ణకుమారి- బాలయ్య- రమణారెడ్డి- సూర్యకాంతం-

నేడు 3 ఆటలు: 3-15, 6-15, 9-30 గం॥